Reg. No. 1118 విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Monday, 14-6-43 No. 62

సిసిలీ ఆక్రమణ కష్టసాధ్యము

అయినా మిత్రసేనలు ఈపని సాధించును

ఇటలీదండయాత్రకు పూర్వం సిసిలి సార్డీనియాలపై అగ్నివర్షం

వాషింగుటను సైనిక వ్యవహార నిపుణుల అభిప్రాయం

వాషింగటన, జూన్ 13:—

మొదట సిసిలీపైనను తర్వాత సార్డీనియాపైనను మిత్రమండలి విజృంభించుట నిశ్చయమని వాషింగ్టనులోని రాయిటరు ప్రత్యేక విలేఖరి చెప్పమన్నాడు. తర్వాత ఇటలీలోనే మిత్రసేనలు కాలు పెట్టగలవు.

"సిసిలీ పెద్దయుద్ధము జరిగిన తర్వాతకాని పడిపోదు. నౌకావిమానదళములేకాక సేనకూడా పోరు సలుపవలసియుండును. కాని ఎట్లయినను సిసిలిని మిత్రమండలి చివరకు స్వాధీనము చేసుకొనుట మాత్రము నిశ్చయము" అని ఇచ్చటి సైనికవ్యవహారనిపుణుల అభిప్రాయమై యున్నది.

పాంటిలేరియా మిత్రవిమానాలవల్ల, యుద్ధనౌకలవల్ల దెబ్బబాధ లనుభవించెనో ఆబాధ లన్నియు సిసిలీవాసులు అనుభవమునకు రాగలవు. కేవలము విమాన సంఖ్యాధిక్యతవల్లనే మిత్రమండలి సిసిలీలో శత్రువిమానములను అనేక ముఖ్య స్థలములను ధ్వంసము చేయుగలదని ఇప్పటికే కొన్నిభాగాలు ధ్వంసమైనవని ఇచ్చటి సైనిక వ్యవహారనిపుణుల అభిప్రాయమై యున్నది.

పాంటిలేరియా మిత్రవిమానాలవల్ల, యుద్ధనౌకలవల్ల దెబ్బబాధ లనుభవించెనో ఆబాధ లన్నియు సిసిలీవాసులు అనుభవమునకు రాగలవు. కేవలము విమాన సంఖ్యాధిక్యతవల్లనే మిత్రమండలి సిసిలీలో శత్రువిమానములను అనేక ముఖ్య స్థలములను ధ్వంసము చేయుగలదని ఇప్పటికే కొన్నిభాగాల ధ్వంసమైనవని ఇచ్చటి సైనిక వ్యవహారనిపుణుల తెలుపుచున్నారు.

సిసిలీలో ఒక జర్మను డివిజను, సుమారు 10 ఇటాలియను డివిజనులను కలవు. సార్డీనియాలో 5 ఇటాలియను డివిజనులు కలవు.

సిసిలీపై దండయాత్రకు సన్నాహములు

లండను, జూన్ 13:—

జర్మనురేడియో నేటిరాత్రి యిట్లు ప్రకటించెను:—

బ్రిటిషుటాంకులను నావలనుండి దింపుటకై కావలసిన యంత్రసాధనములుగల నావలు జిబ్రాల్టరువద్ద ఎక్కువగా చేరుచున్నవి. ఇక్కడనుగే బ్రిటిషుటాంకులు ఉత్తరాఫ్రికాకు పంపబడును. మిత్రసేనలు సిసిలీమీద దండెత్తినప్పుడు ఉత్తరాఫ్రికాలో సిద్ధంగా యీ బ్రిటిషుటాంకు లుండును జిబ్రాల్టరువద్ద ఇప్పుడు 26 వర్తకనావలు కలవు. ఇచటకు ప్రత్యేనిపుణులైన బ్రిటిషు పనివాండ్లు 450 మంది పంపబడిరి. ఇప్పుడక్కడ చాలాపనులు అతివేగంగా జరుగుచున్నవి. గుండీ ఒత్తితే ఫిరంగిగుండ్లను కాల్చెడి ఫిరంగులు ఇచట అమర్చబడుచున్నవి.

4 టన్ను బోట్లున్నూ, సరకులను దింపే బోట్లు 45 న్నూ జిబ్రాల్టరువద్దకు చేర్చబడినవి. ఇవి కొలదిగంటలలోనే ఉత్తరాఫ్రికాకు పోవును.

తరువాతదెబ్బ సిసిలీపైనా?

లండను, జూన్ 13:—

ఇటలీలో ప్రవేశించుటానికి సిసిలీ ఒక్కటే తర్వాతమెట్టు గత 24 గంటలలో వీరిపై మిత్రవిమానాలు గట్టిదెబ్బదీశాయి. అని ఉత్తరాఫ్రికాలోని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు—

ఉత్తరాఫ్రికాలోని వాయవ్యవిమానదళంలోని కొంతభాగం లంపు దీవిపైపు దృష్టి నిగుడ్చగా మరికొన్ని విమానాలు సిసిలీలో పశ్చిమతీరానఉన్న కాపెల్లో పెట్రానో బొక్కడిఫాల్కో మిలోలలో ఉన్న విమానాశ్రయాలపై బాంబుల వర్షం చేసినవి.

ఫోటోగ్రాఫులు చూడగా హెచ్చునష్టమే కలిగినట్లుంది. విమానస్థావరములు కొంచెంగానే పనిచేసెను, అక్కడి విమానాలన్నీ కూడా అంతగా కనిపించలేదు. 72 శత్రువిమానాలు నష్టమైనట్లు, శత్రుభవనాలు దెబ్బతిన్నట్లు తేలినది. 25 మైళ్ల దూరానికి మంటలు కనిపించెను. పై మూడు విమానాశ్రయాలపైన భవనాలపైన బాంబులు పడవేయబడెను.

'శత్రువు ద్వారందాపులోనున్నాడు'

లండను, జూన్ 13:—

సిసిలీప్రాంతాలన్నీ దీవులను పట్టుకోవటంతో ఇటలీ వెలుపలి బురుజులు మిత్రరాజ్యాలవశం అయినవి. అందువల్ల సార్డీనియాపైగాని సిసిలీపైగాని లేక రెండింటిపైనాగూడాగాని దాడులు జరుగవచ్చునని రోమురేడియో చెప్పింది. శత్రువు ద్వారం దగ్గరకు వచ్చాడు. దేశంలో ఇదే సర్వత్రా ప్రజలు అనుకుంటున్నారు. ఇటలీ ఆధునిక చరిత్రలో కనివిని ఎరుగని విపత్సంధి నెదుర్కొన్నది.

అగండి - తొందరపడకండి

లండను, జూన్ 13:—

ఫ్రాన్సు తరఫున అమెరికా అభిప్రాయాన్ని వెల్లడించే మురాకోరేడియో ఇవాళ రాత్రి ఇట్లా చెప్పింది. త్వరలో యుద్ధసరంజామాతో ప్రవేశించి, అమెరికన్ బ్రిటిషు సేనలు ఫ్రాన్సులో దిగగలవు. అప్పుడే తొందరపడక సమ్రహంతో మా ఉత్తర్వులు వచ్చేదాకా ఆగండి.

సైబీరియామీద జపాను దండెత్తగలదు

న్యూయార్కు ట్రిబ్యూనువత్రిక సూచన

న్యూయార్కు, జూన్ 13:—

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక యిట్లు వ్రాయుచున్నది.

ఇన్నరు మంగోలియాలోని పావోటావూ అనే పట్టణం జపానువారి వశమందుచేయబడినది. అచటినుండి జపానుసేన దక్షిణంగా కాన్సూ పరగణాసుండా ఎడారిప్రాంతంలోనుంచి ముందుకు చొచ్చుకొనిరావచ్చును. ఆవిధంగా చుంకింగునగరానికి జపానువారు పశ్చిమంగా ఉన్న రష్యాతో సంబంధం లేకుండా జపాన్-రష్యా పరిహద్దు ప్రాంతమునందు జపానుసేన ఆక్రమింపవలెనని ప్రయత్నం చేయును. రష్యాలో జపానువారు రాజకీయ సంబంధం లేకుండాచేయును. సైబీరియా మీద కూడా జపాను దండెత్తవచ్చును. రష్యాను జయించుటకు హిట్లరుకు కట్టకడపటి సహాయంగా సైబీరియా మీద కూడ జపాను దండెత్తవచ్చును. ఈ సహాయం జపానుచేసిన యెడల, హిట్లరు చాలా నీరసస్థితిలో ఉండుటవల్లనే జపానువారు సహాయం చేయవలసివచ్చెనని భావించవలెను.

రాబోవు సంవత్సరం వేసంగిలో బర్మా మీదకు మిత్రమండలి దండెత్తగలదు గనుక అప్పుడు జపానువిమానబలం ప్రాచ్యబర్మా వైపుకు రావలసివచ్చును.

అంకారాకు బ్రిటనునౌకా శాఖాధికారి రాక

అంకారా, జూన్ 13:—

లివాంటులో బ్రిటిషు నౌకకు ప్రధాన సేనానియగు అడ్మిరలు సర్. జాన్ కన్నింగ్హాము గారు, టర్కీ ఉన్నతోద్యోగులతో సంప్రదించుటకు కైరోనుండి విమానంలో యిక్కడికి వచ్చిరి.

ఇటలీ నౌకాదళంలో తిరుగుబాటు

లండను, జూన్ 13:—

సిసిలీపత్రిక రాజకీయ విలేఖరి ఇట్లు వ్రాస్తున్నాడు:—

ట్యునీషియాలో మిత్రవిజయం అనంతరం ఇటలీ నౌకాదళం మళ్లీ సముద్రంపై ప్రయాణం చెయ్యనంత ఇదిగా తిరుగుబాట్లు బయలుదేరినవి. ఈ తిరుగుబాటును అణచివెయ్యడానికి పదిహేరంగులు కాల్పరనీ చాలమంది అధికారుల క్రింది ఉద్యోగులు వచ్చిపోయారనీ తెలుస్తోంది.

ఐరోపా విమోచనకు తపిస్తోంది

మాస్కో, జూన్ 13:—

మాస్కోరేడియో వ్యాఖ్యాత విక్టరాల్ ఇట్లా చెప్పారు:—

"మధ్యధరాలో ఇప్పుడు జరిగింది కేవలం కాందీప్రస్తావనవంటిదే అనును. ప్రధాన దండయాత్రముందు జరుగును. పాంటిలేరియా ఆక్రమణ ఇటలీరక్షణల భేదించుటయనును. జర్మన్లు తమ తత్తరపాటులో అనేకమంది సైన్యమును కంటాంచును నున్నారు. ఈ యోధుల రక్తమంతా వరదలై పారి విమోచనకుగల అడ్డంకులను తొలగించగలదు. ఐరోపా దాస్యవిమోచన రావలెను, తప్పక రాగలదు. జర్మన్-ఇటాలియన్ స్థావిస్టుల శిబిరంలో ముసలం బయలుదేరింది.

సిసిలీపై విమానదాడులు

సిసిలీపై మిత్రవిమానముల వత్తిడి తగ్గుట లేదు. ఇంకను యెక్కువగుచున్నది. ముఖ్యముగా విమానాశ్రయములు నిన్న యెక్కువగా బాంబులకు గురియయ్యెను.

చైనా యుద్ధం:

కిన్వేలో చైనాసేనల ప్రవేశము

యాంగ్సీప్రాంతాన చైనా విజయం

లండను, జూన్ 12:—

చికియాంగు పరగణాలోని కిన్వేనగరములో జపానువారు ఆక్రమించిన విమానాశ్రయం కలదు. జపానునుంచి కిన్వేకు 650 మైళ్లదూరం. కిన్వేలోనికి చైనాసేనలు ప్రవేశించి ఆక్రమించెను.

యాంగ్సీనదీతీర పరిపంట ప్రాంతాలు

యాంగ్సీనదీతీర ప్రాంతములు మంచి పరిపంటగల భూములు. ఇవి చైనాదేశ మధ్యభాగంలో ఉన్నాయి. ప్రొంటోనగరానికి మధ్య యాంగ్సీనదికి దక్షిణంగా ఈ పరిపంటభూములు కలవు. ఈ ప్రాంతమే చైనాలోకెల్ల చాలా భాగ్యవంతమైనది. సారవంతమైనది. ఇటువంటి పరిపంట ఇంకా కొలలైన దిమ్మట్ట కోతకువచ్చును. ఈ లోపుగానే చైనావారు దానిని తిరిగి ఆక్రమించిరి.

చైనాలోనున్న అమెరికను విమానాలు అనటి చైనాసేనలకు తోడ్పాటు గా పోరాడుచున్నందున చైనా ఆశాశంలో విమానాధిపత్యం ఉండుటవల్లనే చైనాసేనలు ఎక్కువ ధైర్యంగా పోరాడి ముందుకు పోగల్గుచున్నవి.

కిన్వేమండి అమెరికనువిమానములు సులభంగా జపానుమీదకు దాడిచేసి బాంబులు వేసి రాగలవు. చికియాంగు రాష్ట్రానికి కిన్వేనగరం ముఖ్యపట్టణము. చికియాంగు రాష్ట్రంలో జపానువారి ఆక్రమణలో 30 విమానాశ్రయస్థానములు కలవు. ఆ మాదిరిలో ఇదివరకే చైనావారు రెండింటిని ఆక్రమించిరి. ఇక మిగిలిన ఈ కట్టకడపటి విమానాశ్రయమునుకూడా ఇప్పుడు చైనావారు ఆక్రమించిరి.

సుంగ్జి ఆక్రమణ

ఇవాంగుకు ఘాసికి మధ్యనున్న సింగ్జిని చైనాసేనలు తిరిగి ఆక్రమించెను. ఇది యాంగ్సీనది దక్షిణతీరమున ఉన్నది. ఇవాంగుకు దిగువగా 65 మైళ్ల దూరంలో యాంగ్సీనది మీద సుంగ్జి కలదు. ఇవాంగులోని జపానుసేన దక్షిణంగా కాన్సూ పరగణాసుండా ఎడారిప్రాంతంలోనుంచి ముందుకు చొచ్చుకొనిరావచ్చును. ఆవిధంగా చుంకింగునగరానికి చైనావారు పశ్చిమంగా ఉన్న రష్యాతో సంబంధం లేకుండా చైనా-రష్యా పరిహద్దు ప్రాంతమునందు జపానుసేన ఆక్రమింపవలెనని ప్రయత్నం చేయును. రష్యాలో చైనావారు రాజకీయ సంబంధం లేకుండాచేయును. సైబీరియా మీద కూడా జపాను దండెత్తవచ్చును. రష్యాను జయించుటకు హిట్లరుకు కట్టకడపటి సహాయంగా సైబీరియా మీద కూడ జపాను దండెత్తవచ్చును. ఈ సహాయం జపానుచేసిన యెడల, హిట్లరు చాలా నీరసస్థితిలో ఉండుటవల్లనే జపానువారు సహాయం చేయవలసివచ్చెనని భావించవలెను.

రాబోవు సంవత్సరం వేసంగిలో బర్మా మీదకు మిత్రమండలి దండెత్తగలదు గనుక అప్పుడు జపానువిమానబలం ప్రాచ్యబర్మా వైపుకు రావలసివచ్చును.

రష్యా:

రష్యాపుపద్ద జర్మను పురోగమన యత్నము

దండయాత్ర ఆట్టువెపునుండి ప్రారంభ మగునా?

మాస్కో, జూన్ 12:—

శాకపనుకు ప్రవేశద్వారమునదగు రష్యాపుకు సమీపమున పడమర జర్మనులు యుద్ధము మొదలుపెట్టిరి. ఈ మూడు నెలలుగా ఇక్కడ జరుగుచున్న పోరాటములో, ఇప్పటి జర్మనుప్రయత్నము కేరు అని తలచుట కాధారము కలదు. ఇప్పటిజర్మను యత్నము తీవ్రతరమైనది. గట్టి పట్టుదలతో కూడుకొన్నది. జర్మనులు రష్యాలో వేసవికాలపు దండయాత్రను ఈ నోటినుండి ప్రారంభించుదురేమో త్వరలో తెలియగలదు. శనివారం తెల్లవారుజామున 3-30 గంటలకు ఒక జర్మను రెజిమెంటు సరాటరి ఒక పోరాటమునను ఎదిరించుచుండగా మరిరెండు జర్మను రెజిమెంట్లు సోవియటు సేనను ప్రక్కనుండి ఆటకాయించెను. పడిప్రక్కన రెండుగంటలలో రష్యనులు శత్రువును చెదరగొట్ట గలిగికొని ఎడమప్రక్కమాత్రము ఉదయమునుంచి రాత్రివరకు యుద్ధముజరిగెను. చివరకు శత్రువు తరిమివేయబడెను గాని మరల బలము సమకూర్చుకొని ముందుపరాగలడని విదితమగుచున్నది. నిన్న శత్రువైపులు చాలమంది యిచ్చట మృతిపొందిరి.

ఇతర రంగములు

యాంత్రికములో లిబిచాన్స్కి ప్రదేశమున దాటవలసిన శత్రుపైనికులలో ఒక్కరు మిగులకుండ హతులైరి. మాస్కో రంగ దక్షిణభాగమున సెవస్కు దగ్గర పందమంది రష్యనులు ఫిరంగులు కాహుంటెయిరి.

జర్మను విమానాశ్రయములపై బాంబులు

జర్మను విమానాశ్రయములపైన సోవియటు విమానముల సంచారము ఏమాత్రమును తగ్గలేదు. నిన్న వాటిపైన అనేకండల టన్నుల బాంబులు పడవేసెను. విమానాశ్రయములలోనున్న కొన్ని శత్రువిమానములు నాశనమైనవి.

వ.రాడ్ రైల్వేజంక్షనులకు నష్టము

గోమెలు కారాచేవు ప్రధానస్టేషను రైల్వేజంక్షనులపై సోవియటు విమానికులు బాంబులు గ్రుమ్మరించిరి

జర్మను నౌకావిమానదళ నష్టం

ఒక సప్లయివారి కెండు చిన్నగస్తీ నౌకలు జేజ్జెంట్సుసుమద్రంలోను, ఒక సప్లయినౌక నల్లసముద్రములోను శత్రువుకు నష్టమయ్యెను. జూన్ 12 వ తేదీతో ఆఖరైన వారంలో 648 శత్రుమానములు ధ్వంసమైనవి. రష్యనులు 153 విమానములను మాత్రమే కోల్పోయిరి.

యూరోపు దండయాత్ర

మిత్రసేనల ప్రధానసేనాని ఎవరు?

లండను, జూన్ 13:—

యూరోపు దండయాత్ర సాగించుటకు మిత్రసేనల ప్రధాన సేనానిగా అమెరికా ప్రధాన సైనికోద్యోగి జనరలు మార్షలు గారు నియమింపబడుదురని అబ్జర్వర్ విదేశీ యీవాళ తెలిపెను. ఈ ఉన్నతోద్యోగమునకు ఒక అమెరికను వ్యక్తి నియమింపబడిన యెడల చీఫ్ ఆఫ్ స్టాఫ్ పదవి ఒక బ్రిటిషు మిలిటరీ జాయకునికి బహూశా యివ్వబడునని యీ విశేఖరి తెలుపుచున్నాడు.

జపానులో రెండు భూకంపములు

బోస్టను, (అమెరికా) జూన్ 14:—

నిన్న ఆదివారం జపాను సమీపంలో లండను మైమువ్రకారంగా సాయంత్రం 3-37 గంటలకు రెండు భూకంపములు వచ్చినట్లుగా అమెరికాలోని హార్వర్డు విశ్వవిద్యాలయంలోని భూకంపన యంత్రముద్వారా అచట భూకంపశాస్త్రజ్ఞుడు తెలిసికొనెను. ఈ భూకంపములవల్ల జపానుకు చాలా నష్టము కలిగియుండవలెను.

గాంధిని ప్రభుత్వం విడుదల చేయవలెను

మంత్రివర్గాలనిర్మాణం-ప్రభుత్వోద్దేశములఖండన

భారతసేవాసంఘ వార్షికసభలో పండిత కుంజ్రూగారి ప్రసంగం

పూనా, జూన్ 12:—

నేటి ఉదయం భారతసేవాసంఘపు 37 వార్షికోత్సవముల సందర్భమున తత్సంఘాధ్యక్షుడగు పండిత హృదయనాథకుంజ్రూ గారు ప్రసంగించుచు దేశమునందలి రాజకీయ పరిస్థితులను సింహావలోకనము గావించి యిట్లు చెప్పిరి:—

ఆధికారం ప్రజలకు హస్తగతము చేయుట ప్రభుత్వమువారి కిష్టము లేదు. నాయకులను గాంధిమహాత్ముని తోడ మాట్లాడనివ్వకపోవుటవల్ల మనలో మనకుగల విభేదములను తొలగించుకొను అవకాశమొసంగుట ప్రభుత్వమువారికి యిష్టము లేనట్లు కనబడుచున్నది. కాలపరిమితి లేకుండ గాంధిమహాత్ముని చెరసాలలో నుంచుట తగదని యితరులగా, తేజబహద్దూర్ సప్రూ, రాజా జయకర్ మున్నగువారు రాజప్రతినిధికి లేఖ వ్రాసి యుండిరి. ప్రభుత్వమువారు గాంధిమహాత్ముని, ఇతర కాంగ్రెస్ నాయకులను మరణ లేమియు లేకుండ విడుదలచేయవలసియున్నది. విడుదలచేయుచో స్థితిగతులు మారిపోవును. తమపద్ధతులను మార్చుకొనుటకు గాంధిమహాత్మునికి అవకాశము కలుగును.

జిన్నాపై భారి

గాంధిమహాత్మునిలేఖ నిరాకరణ సందర్భమున జిన్నాగారు వలంబించిన వైఖరి విషయమై ప్రస్తావించుచు పండిత కుంజ్రూగారిట్లు చెప్పిరి:—

ప్రభుత్వపైఖరిని జిన్నాగారి అనుచరులు ఖండించియుండిరి. కాని ప్రభుత్వమువారికో పోట్లాటపెట్టుకొనుట జిన్నాకు యిష్టము లేదు. రాయబారములు ప్రారంభమగుట కపూర్వమే తన కోర్కెలు అంగీకరింపబడవలెనని ప్రభుత్వమువారిపలె జిన్నాగారు గూడ కోరుట దుర్భరము. ఒక్క ముహమ్మదీయుల క్షేమమునే జిన్నాగారు వాంఛించుచుండిరి గాని, దేశమంతటి క్షేమమును వాంఛించుటలేదు. ఇట్టి స్థితిలో స్వాతంత్ర్యసాధనకై జిన్నాగారి సహాయ మాశించుట నిష్ప్రయోజనము.

రాష్ట్రములలో మంత్రివర్గములు

రాష్ట్రములలో ప్రజాప్రతినిధి ప్రభుత్వములు అమలులో నున్నవని విదేశములవారికి తెలుపుటకుగాను, 98 చొప్పున అమలులో నున్న రాష్ట్రములలో మంత్రివర్గము లేర్పరుప ప్రయత్నించుచున్నారు. చాలామంది శాసనసభ్యులు చెరసాలలో నున్న సమయమున ఈ మంత్రివర్గములు అమలులోనికి వచ్చును. ఈ కారణముచే యిట్టి ప్రయత్నములను తీవ్రముగా ఖండింపవలసి యున్నది. ఈ మైనారటి మంత్రివర్గములు కేవలము సలహాదార్లుగా మాత్రమే యుందురు. వారికి గవర్నర్లు తోడ్పాటునను ప్రజల తోడ్పాటుమాత్రముండదు. మంత్రివర్గములు శీర్పరిచి విదేశీయులను తప్పకారిలో నుంచుటయే ప్రభుత్వమువారి యుద్దేశ్య మనుటచేత మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నమునకు తోడ్పడరాదు.

వార్తా పరిశీలన

బూటీ ఫిసర్ వ్యాసములపై ప్రభుత్వమువారు నియమాలు విధించుట చాలా అనేపనీయము. దేశములో అల్లరులుతగ్గి స్థితిగతులు పాటూనకువచ్చుటచేత, గత ఆగస్టులో ప్రతికలపైవిధించిన నిషేధములను తొలగింపవలెనని పత్రికారచయితలు కోరదగుదురు.

అన్నిపార్టీలవారు ఏకమై భారతీయుల కోర్కెలపై నిరంతరముగా ఆందోళన చేయవలెను. మన అభిప్రాయము తెలుపుటకు నిజమైన భారతదేశ వాయసులు శాంతిపథంలో నందు టవసరము.

మైసూరు రాజకీయ ఖైదీలు

ప్రభుత్వవిధానం గూర్చి దివాను ప్రకటన

బెంగుళూరు, జూన్ 12:—

ఈవాళ మధ్యాహ్నం మైసూరు అసెంబ్లీ సభ మళ్లీ జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన ఆక్టింగు దివాను కె. వి. అనంతరామునుగారు రాజకీయఖైదీల విషయంలోను సెక్యూరిటీ ఖైదీల విషయంలోను, మైసూరు దొరతనం వారవలంబిస్తున్న పద్ధతిని సభలో యీరీతిగా వివరించారు.

సెక్యూరిటీ ఖైదీలలో చాలమందిని యెట్టి సరతులన్నీ లేకుండానే వదిలి పేయబడిరి. మరి కొక్కముంది తొమిటుపైని యిటువంటి అల్లరులలో చేరమని పూచీకత్తులను వ్రాసి ఇచ్చినందున వారి నందరినూడా వదిలివేయబడిరి. ఇంకా నెరసాలలోవున్న వారిలో చాలామందిహూడా యీలాగే పూచీకత్తులు యివ్వడానికి సిద్ధంగా వున్నారని దొరతనం వారికి తెలిసినది. కాని యీఖైదీలపద్దనుంచి దొరతనంవారి కింకా బజ్జపుటు రాలేదు. వీరు పూచీకత్తుల నస్తారని దొరతనంవారికి తెలియజేసినవారికి వీరివద్దనున్న మాట్లాడడానికి అధికారంవున్నట్లు నిర్ధారణకాలేదు. ఈ ఖైదీలు స్వయంగా దొరతనంవారికి వ్రాస్తేనేగాని వీరిని వదలడానికి వీలులేదు.

శిక్షవేయబడినవారి విడుదల

రాజకీయ నేరాలుచేసినందుకు శిక్షింపబడినవారి కేసులను దొరతనంవారు ప్రత్యేకప్రత్యేకంగానే పరిశీలిస్తున్నారు. చిన్నచిన్న నేరాలను చేసినవారిలో పశ్చాత్తాపమును పడినవారి విడుదలనంగరదైనపద్ధతి కావని దొరతనంవారు నిశ్చయించారు గనక వీరిని విడుదల వదలరు.

పసిఫిక్ యుద్ధం:

రస్సెలుదీవిపై విమానయుద్ధం

కిస్కాదీవిపై అమెరికను విమానదాడి

వాషింగటను, జూన్ 13:—

జూన్ 11 తేది వుదయం అమెరికను, విమానాలు కిస్కా దీవిలోని జపానువారి స్థావరములపై 5 సార్లు బాదివెళ్లి బాంబులు వేసెను.

రస్సెలుదీవివద్ద విమానయుద్ధం

రస్సెలు దీవివద్ద శనివారంనాడు 40 లేక 50 జపాను విమానాలను ఎదిరించి అమెరికను విమానాలు పోరాడెను. 6 అమెరికను విమానాలు నష్టమైనవి. 4 గురు పైమానికులు రక్షింపబడిరి. 25 జపానువిమానాలు పడగొట్టబడెను. మరొక 8 బహుశః పడగొట్టబడే యుండవచ్చును. సుమారు 40 లేక 50 జపాను విమానాలు ఎదిరించి పోరాడెను. ఆరోదీవులవద్ద కూడా జపాను విమానాలతో అమెరికను విమానాలకు పోరాటం జరిగెను. 6 జపాను జలవిమానాలు పడగొట్టబడెను.

వెల్లడించి పూచీకత్తులనిచ్చినవారి నందరినీ కూడా వదిలేశారు. పోలీసువారిని కొట్టడం, పొగ్గులను నాశనంచెయ్యడం, అక్రమసంఘాలను యేర్పరచడం మొదలైన గొప్పగొప్ప నేరాలను చేసినవారిని వదలడంసరయైనపద్ధతి కాదని దొరతనంవారు నిశ్చయించారు గనక వీరిని విడుదల వదలరు.

వేడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

వేడుదినములలో యౌవన వీర్యశక్తులను పొందుట ఒక చింతలేనైన విషయము. అయితే యీ కాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము గతిగిరట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి నేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూవీకా".

ఈ మందును పెట్టుటమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "రేజూవీకా" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు శాసెదము అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడుడోజుల నుండువెల రూ. 5/- తపాలాఖర్చు రు 0-10-0 ప్రత్యేకం.

సూచన:—ఆదేశనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

4 (2-79)

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

అమ్మకము

క చేర్ బేరిన్ బాయిలరు 120 వర్కింగు ప్రెషరు, రేటింగు 782 చిమ్నీ సహా మంచి వర్కింగు ఆర్డరులో నున్నది. దీనికి సంబంధించిన మూర్నలు క్రాసు హెడ్డు స్టీము ఇంజను, టర్బ్యూలను వివరములకు

వాకాటి సంజీవిశెట్టి,
పుస్తాను సాహెబుపేట, నెల్లూరు.

వేలం నోటీసులు

విజయనగరం తాలూకా సతివాడగ్రామం సర్వే 2, 5, 106, 207, 211 నెంబర్లు 103 ఎకరములు బంజరుభూమి మెట్టసాగుకు సాగుహక్కు తే 17-6-48 దిని విజయనగరం కోర్టులో వేలం వేయబడును.

(సం) కె. యన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్. ఎస్టేటు కలెక్టరు.

అఫిషియల్ రిసీవరుగారి కోర్టులో
ఐ. పి. 2/41

శ్రీరాజా బొమ్మదేవర నాగన్న నాయుడు, బహుద్దూర్ జమీందారుగారి తాలూకు సఖంపంటు జాయింటు హక్కు తోట్లవల్లూరులోని కోట, స్థలములు, భూములు మేడవగైరా ఆస్థియు, రామరాజుపాలెం, నడుపూరు, జక్కంచర్ల, మల్కాపర్ల, కృష్ణాపురంగ్రామములవగైరా యితరఆస్థులు 12-7-48 తేది పగలు 11 గంటలలగాయతు ఏలూరులో పశ్చిమగోదావరి జిల్లా ఆఫీషియల్ రిసీవరుగారి కోర్టులో వేలం వేయబడును. ఆస్థులయొక్క తెలిపిక్లు ధరలు మొదలయిన యావత్తు వివరములు కోర్టులో తెలుసుకొనవచ్చును.

ఏలూరు
11-6-48 } అఫిషియల్ రిసీవరు,
పశ్చిమ గోదావరి జిల్లా

ఏలం అమ్మకము

కె.ఎస్ పి.తంగవేలుచెట్టి ఇన్సాల్వెన్సీ
ఐ. పి. నెం. 192 ఆఫ్ 1940

మద్రాసు, జార్జిటౌనులోని దేవరాజ ముదలివీధి ముంబలి నెం. 177-178 రస్తా ఇల్లు, స్థలము, పాపు, సదరు ఆవరణయందు 1948 సం॥ జూన్ 21 వ తేదీ సోమవారం సాయంత్రం గం 5 లకు.

2 మద్రాసులోని, లింగిచెట్టివీధియందలి నెం 187 ఇల్లు, స్థలము, సదరు ఆవరణలోనే 1948 సం॥ జూన్ 24 వ తేదీ గురువారం సాయంత్రం గం 5-30 లకు మెసర్స్ మురై అండ్ కో, అక్షనర్సుచే యేలం వేయబడును. ఇతర వివరములకు, మెసర్స్ మురై అండ్ కో, 5 తంబుచెట్టివీధి, మద్రాసునకు వ్రాసి తెలుసుకొనుడు.

నోటీసు

మద్రాసు కార్పొరేషను
డి. ఎం. కాంట్రాక్టులు నెం. 132, 133—1,25,000 పరజ నడియుగుక, 75,000 పరలు తడిపికన్నం, 1,000 పరలు తడపనిమన్నం సరఫరా చేయుటకు.

పైన తెలిపిన సరకును సరఫరా చేయుటకు ది 1948 సం॥ జూన్ 15-వ తేదీన సాయంత్రం గం 3 లకు కమీషనరు గారి చే వేయబడు పెండర్లు తీసుకొనబడును. పెండర్లు నిర్ణీతఫారములోనే పంపుకొనవలెను. సదరుఫారములు స్పెషల్ ఇంజనీరుపర్చేసు శాఖకు 1 కి॥ రు. 1/- వంతున దొరకును. కార్పొరేషను భవనాలలో పెండరు డిపాజిట్టు క్రింద రూ 250/- లు చెల్లించి సదరు ఫారాలు ప్రతి పెండరులోను జత పర్చవలెను.

మద్రాసు,
ది 11-6-1948. } ఐ. పుల్లారెడ్డి,
కమీషనరు.

ప్రకటన

మున్సిపల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్
మచిలీపట్టణం

ఈ కోర్సు మద్రాసు ప్రభుత్వంవారిచే రికగ్నయిజు కాబడినది. ది 1948 సం॥ జూలై మొదటివారం నుంచి క్లాసులు ప్రారంభింపబడును.

(1) ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డుగల విద్యార్థులకు మెకానికల్ ఇంజనీరింగులో 3 సం॥ల డిప్లొమా కోర్సు.

(2) సర్టిఫికెట్ కలవారికి ఇంటర్మీడియట్ విద్యార్థులకు, కమ్మరం, కాంస్యం, కాంసికి, ఫిట్టింగు, మెషినిస్టు పని మొదలైన చేతిపనులు నేర్పించే కోర్సులు.

ప్రస్పెక్టస్, దరఖాస్తు ఫారంలకు పాలిటెక్నిక్ స్టాల్సులో, మచిలీపట్టణం లేదా, మున్సిపల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, మచిలీపట్టణములకు వ్రాసుకొనుడు.

(సం.) పి. ఎస్. బాసుదేవన్,
కమీషనరు.

గంటలపంచాంగం

స్వభాను నం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి 1943 నం॥ జూన్ 15 మంగళవారం

మం॥ ద్వా సా 5-7 స్వాతి ఉ 9-27 వర్జ్యం మ 2-59 ల 4-35 కు.

శు॥ త్రయోదశి జూన్ 16 బుధవారం

బు॥ త్ర మ 3-56 విశా ఉ 9-8 వర్జ్యం మ 1-1 ల 2-33 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ జ్యేష్ఠ శు॥ ఏకాదశి

సోమవారము

చైనావిజయములు

పశ్చిమరంగములలో అతి రాజ్యములకు వలెనే, ప్రాచ్యరంగమున జపాను గూడ తన దురాక్రమణ చర్యల ఫలితము ననుభవింపవలసిన సమయము సమీపించినది. అదృష్ట వశమున ఆస్ట్రేలియా చైనా ప్రజల ఆలోచన ఫలితముగ, అమెరికా ప్రభుత్వము, పశ్చిమరంగములకు వలె అంతయెక్కువగ కాకపోయినను, ఆయుధసామగ్రిని కొంతవరకైనను ప్రాచ్యరంగములకు గూడ పంపుట కంగీకరించినది. ఈ యల్పసహాయమువలననే, పసిఫిక్ రంగమున పరిస్థితు లపుడే మిత్రమండలికి చాల చక్కనుకూలముగ మారినవి. గత మాసాంత్యమున అమెరికను సేనలు జపానునుండి అట్టుదీవి లాక్రమించినవి. దానితో జపాను దీవులపై ఉత్తరదిశనుండి అమెరికను నౌకావిమాన దాడులకు చక్కని రహదారి ఏర్పడినది. దానికిదోడు ఇపుడు చైనాసేనలు సాధించుచున్న చరిత్ర విజయములచే జపానుదీవులకు చైనా భూభాగమునుండిగూడ విమానదాడుల ఉపద్రవము మరింత సన్నిహితమైనది. చెకియాంగ్ రాష్ట్రమున చైనాసేన లిపు డాక్రమించుకొనిన కిన్‌హ్వాపట్టణము జపాను దీవులకు 650 మైళ్లు. కిన్‌హ్వా నుండి జపానుపట్టణములపై దాడులు నడుపదలచుచో అమెరికను విమానములు కిది యెక్కువదూరము గాదు.

ఈ విజయముల గూర్చి చైనా యందు జపాను పైరికయంత్రము శిక్షణ మగుచున్నదని గాని, చైనాకు ప్రమాదము తప్పెనని గాని భావింపరాదనుట నిజమే. ఇటీవల జపాను సేనలు ఇచాంగ్ కోటనుండి, యాంగ్‌జీనదిని దాటి దక్షిణముగను పశ్చిమముగను సాగించిన దాడులు, చుంకింగను రాజధానిని దండయాత్రగ కొందరు భ్రమించిరి. కాని, ఎల్మర్ డేవిస్‌గారు నుడివినటు, జపానున కట్టి యుద్ధోద్దేశము చిన్నటుల గనుపించదు. అట్టి యుద్ధోద్దేశ మున్నచో, జపాను ఇంతకంటె అనేకరెట్ల బలముతో ఈ దాడిని ప్రారంభించియుండెడిది. ఇచాంగ్‌నకు ఎదురుగనున్న ప్రదేశములలో చైనీయులు చాలకాలముగ, విస్తారగను ఆయుధసామగ్రిని కేంద్రీకరించుచుండిరి. దానితో చైనీయులు తమపై దాడిసాగించెదరని తంచి జపానుకు ముందు తాము వారి పైబడి దెబ్బకీయుటుచితమని జపానీయులు భావించి యుండుదురు. అటులనే వారి దాడిని ప్రారంభించిన పిమ్మట చైనీయులచే దెనుకకు తరిమివేయబడినవు. జపానీయుల యుద్ధోద్దేశము కొంతవరకు నెరవేరిన దని అంగీకరింపక తప్పదు. చైనీయు లింత లైనారు. కాగితపు కరువువలని ఆయుధసామగ్రిని సరులసంపాదించుటకు కొంతకాలమైనను పట్టివీలును. కాని ఇచాంగ్‌పద్దను, చెకియాంగ్ రాష్ట్రమునను జరిగిన పోరాటముల యందు రాక ఏనయము మాత్రము స్పష్టమైనది. ఇటివరకును జరిగిన పోరాటముల యందు జపానుసేనలకు విమానబలసహాయము గలదు. చైనీయుల కట్టి సహాయము లేదు. ఇపుడు ఇచాంగ్, చెకియాంగ్ పోరాటములయందు, అమెరికను విమానములు, చైనాసేనలకు పూర్తిగ తోడ్పడినవి. చైనాయందు మధ్యయత్నములను సమానమగు ఆయుధసరఫరాలతో పోరాడుట కిదియే ప్రథమము. ఇట్టి పోరాటమున చైనా జాతీయసేనలు, జపానీయు సైన్యముల కేమాత్రమును తీసిపోవనియు, జపాను నోడించుటకు మిత్రరాజ్యములు తమ బలములు ప్రాచ్యరంగములకు గడపుటకంటె, సైనీయులకు విమానములను ఆయుధసామగ్రియను సాగించిన చాలు నని యు నీవిజయములు నలవ ఋజువైనవి. దూరప్రాచ్యసంగ్రామమున ప్రధాన నాయకత్వము వహించ నున్న అమెరికా ప్రభుత్వ మీవిషయమును గుర్తించి పైకాకితోధికమగు ఆయుధసామగ్రి బలములు పంపునా?

కాని కొందరు నుడువు నటులు, జపానుదీవులను — పాంటిలేరియా వలె — భయంకర మగు విమాన దాడులనల్లనే లొంగి పోవునటుల చేయవచ్చు నని తలంచుట భ్రమ. జపాను ప్రజలయొక్కయు, సైనికులయొక్కయు పట్టుదలను, శౌర్యపరాక్రమములను చులకన చేయుట మన ప్రయోజనము లేదు. ఉత్తరార్ధగోళాలలో పోరాటములయందు సుమారు 5 లక్షల జర్మను, ఇటాలియను సైనికులు బైదీలుగ చిక్కినపుడు మిత్రమండలి అధికారులు ప్రకటించిరి. స్టాలిన్‌గ్రాడునందు జర్మను సైనికులు గూడ రెండులక్షలవరకు బైదీలుగ చిక్కిరి. పాంటిలేరియా యందు 10 వేల ఇటాలియనులు బైదీలైరి. ఇంతవరకు జరిగిన పోరాటములందు జపాను సైనికులు ఈ విధముగ లొంగిపోయిన నిదర్శన మెక్కడనైన కనుపించెనా? ఇంచుమించు పాంటిలేరియాతో సమానమగు అట్టూ దీవియందలి రెండు వేల జపాను సైనికులలో ఒక్కనినేకదా బైదీగ పట్టుకొనగలిగినిని అమెరికను అధికారులు ప్రకటించిరి. మిగిలిన వారందరు యుద్ధరంగమున పోరాడుచునే గజాహతులైరి. అది మూర్ఖపు పట్టుదలయే కావచ్చును. కాని, వారి జపానుజాతి ఇంతతో విడచు నని తలంచుట పొరబాటగును. కనుక కర్నలు నాక్సుగారు నుడివినటులు, దూరప్రాచ్యమున కడు దీర్ఘమును భయంకరమును అగు పోరాటము వలె మిత్రమండలి సిద్ధపడు టవసరము.

సమయోచిత సంస్కరణ

స్కూల్ ఫైనల్ పరీక్షలకూ, ఇంటర్మీడియట్ స్కూల్ పరీక్షలకూ, ఎస్.ఎస్.ఎల్.సి. స్కూళ్లలో 8-వ తరగతి పరీక్షలకూ, 1943 సంవత్సరం ఏ పాఠ్యపుస్తకాలపైనే నిర్ణయించారో వాటినే మార్చుచేయ్యకుండా, పైసంవత్సరాని కూడా పరీక్షలకు ప్రభుత్వంవారు ఏర్పాటు చాలా సమయోచితంగా నున్నది. ఈ మూడు పరీక్షలకూ కలిసి ఈ రాష్ట్రంలో మొత్తం మీద 80,000 మంది విద్యార్థులు ఏటేటా పరీక్షలకు హాజరౌతారు. కాగితం పుట్టుక ఈరోజుల్లో ఇలాంటి ఉత్తర్వు చెయ్యటంవల్ల ప్రభుత్వం వారు ఈ 80 వేలమంది విద్యార్థులకే గాక, మొత్తంమీద చేళానికి కూడా కొంత మేలు చేసినవారైనారు. కాగితపు కరువువలని పుస్తకాలను విధించడం విద్యాశాఖాధికారులకు ఆచారమైపోయింది. ప్రతి సబ్జెక్టు కూ పాఠ్యపుస్తకాలే గాక, లెక్కలేనన్ని నోటుపుస్తకాలను విధిగా సమకూర్చుకోవాలి. అధికారులు పరిమితిలేని పుస్తకవ్యామోహం తప్ప, వీనివల్ల బాలబాలికలకు కలిగే ప్రయోజనం తక్కువ. నోటుపుస్తకాలను గురించి ప్రభుత్వంవారు ప్రత్యేకంగా ఉత్తరువు చేయకపోయి నట్లయితే, వీటిని చాలా మితంగా వాడుకోమని వారి నుద్దేశించి, విద్యాశాఖాధికారులూ, పాఠశాలా నిర్వాహకులూ ప్రభుత్వంవారి ఉద్దేశాన్ని పాటించవలె నని కోరుచున్నాం. పరీక్షల సంఖ్యను కూడా సాధ్యమైనంతవరకు తగ్గించవలసినదిగా ప్రభుత్వంవారు చేసిన సూచన సమంజసమైనది. యుద్ధావసరాలు తీరినప్పుడుగూడా ఈ సంస్కరణల ప్రయోజనాన్ని విద్యాశాఖవారు సద్వినియోగపరచుకొంటారని నమ్ముతున్నాం.

ఖండాంతరాల యుద్ధరంగాలకు అమెరికా సైనికులు

లండన్, జూన్ 13:—

ఇటీవల 18 నెలలలో అమెరికా దేశం కలయుద్ధరంగాలకు 10 లక్షల సైనికులను పైగా పంపినదని అమెరికను రాయబారి బెనాంటుగారు బ్రిటిషు సైనికుల సభలో తెలిపిరి:—

అమెరికను వైమానిక దళం యుద్ధము ప్రారంభముగా పెంచబడెనని యూ, ఖండాంతరాలలో అవిశ్రాంతపోరాడుచున్నదనియు ఈశ్వరులలో ప్రతిరోజూ విమానాలు 30 లక్షల పౌండ్లు ప్రయాణం చేయగలవనియు, వారుచెప్పిరి.

రష్యా అమెరికాల పరస్పరాభినందనము

యుద్ధానంతర మైత్రి-రష్యా కోరిక

మాస్కో, జూన్ 13:—

రష్యా అమెరికా సంయుక్త రాష్ట్రములకు ఒడంబడిక పునరి సంవత్సరము లగుచే నిన్న రష్యాలో వేడుకలు జరిగెను. రష్యా విదేశాంగమంత్రి యగు మాలటావు గారి ఉత్తరువు ప్రకారము ముఖ్యపట్టణమగు మాస్కో లో కట్టడము లపైన ధ్వజము అమెరికను పతాకము లెగురవేయబడెను. అమెరికా సం॥ రా॥ విదేశాంగమంత్రియగు కార్డెల్‌హుల్ గారు పంపిన సందేశమునకు మాలటావుగారి క్రింది రీతిగా బదులు నెప్పిరి:—

"మన దేశముల కొండంతటి మన్యు కుదిరిన ఒడంబడిక, ఐకమత్యముతో శత్రువును ఓడించుట కుద్దేశింపబడినది. మన దేశములను ఇతర మిత్రదేశములను కలసి యుద్ధానంతరం ప్రపంచ పునర్నిర్మాణ కార్యక్రమములను జరుపగలవు, అనే ధైర్యము మీ పలికికను కలదు."

సైనికులకు ఈనెల 14వ తేదీ సందేశం

లండన్, జూన్ 13:—

మిత్రదేశముల చేతను కొనియాడుటకు ప్రత్యేకింపబడిన నేటి దినమున ఉత్తరాధికారులు మిత్రధ్వనినానియను ఈనెల 14వ తేదీ సందేశము పంపిరి:—

స్వాతంత్ర్యసంరక్షణార్థము ప్రజాస్వామ్య దేశములు నడుముకట్టి తమ సర్వస్వమును అంగుళము భారపోయుటకు నిశ్చయించినవారే శత్రురాజ్యములను నియంతల రాజ్యములకు పెరగుపుట్టినవి. నేలమీదను నీటిమీదను గాలిలోను బ్రిటను అమెరికాలు తమ సమష్టి బలమును ఉపయోగించుటవల్ల ఉత్తరాధికారి సంపూర్ణముగా శత్రురహిత మైనది. ఉద్యోగాలలోనేకాక క్రియలలోకూడ నిబ్బరమగు ఐకమత్యముతో మెలగుటవల్ల ఇక్కడ ప్రయోజనమగు విజయము సమకూరెను. మిత్రదేశములబలములు పరస్పరము కలియకుండ నివారించుటకు శత్రువు పన్నిన జాలములన్నియు ట్యూనీసియా విజయముతో పటాపంచలైనవి. యుద్ధము ను హోరాహోరులుగుండె కాంతియను అమృతము పుట్టించుట మిత్రదేశముల నిరంతర సమష్టి కృషివల్లనే సాధ్యమగును.

ఇంగ్లాండులో యుద్ధరంగాలకు అమెరికా సైనికులు

లండన్, జూన్ 13:—

ఇటీవల 18 నెలలలో అమెరికా దేశం కలయుద్ధరంగాలకు 10 లక్షల సైనికులను పైగా పంపినదని అమెరికను రాయబారి బెనాంటుగారు బ్రిటిషు సైనికుల సభలో తెలిపిరి:—

అమెరికను వైమానిక దళం యుద్ధము ప్రారంభముగా పెంచబడెనని యూ, ఖండాంతరాలలో అవిశ్రాంతపోరాడుచున్నదనియు ఈశ్వరులలో ప్రతిరోజూ విమానాలు 30 లక్షల పౌండ్లు ప్రయాణం చేయగలవనియు, వారుచెప్పిరి.

జీరో, డ్రీగాల్ ఎడముఖం పెడముఖం

అయినా ఫరవాలేదను ఆశ

లండన్, జూన్ 13:—

ఫ్రెంచి కమిటీ సభ్యులు ఒంటనే చల్లాచెల్లు కనపడరు. అయినా ఫరవాలేదనీ చివరకు పరిష్కారం సాధ్యపడకచ్చునని రాయిటర్ విలేఖరి అంటున్నాడు.

జీరో, డ్రీగాల్ మళ్లీ కలుసుకోలేదు. వీరిద్దరికీ అసంతృప్తి నివారణ చెయ్యటానికి కాబ్రా చాలా తంటాలుపడుతున్నాడు. వాళ్లు ఇతర సభ్యులతో చర్చలు చేస్తున్నారు. వీరిలో కొంత అపనమ్మకం, అవిశ్వాసం బయలుదేరింది. మిత్రమండలి అంటే గిట్టని సైనికాధికారులు స్వప్తి చెప్పటానికి వారూ వీరూ ఒప్పుకున్నారనేమాట నిజంకాదు. అయితే ఇరుపక్షాలవారు సైన్యంలో కొంత సంస్కరణ అవసరమని అంగీకరిస్తూనే ఉన్నారు. సామ్రాజ్యాన్ని బట్టి, శక్తిని బట్టి సంస్కరణ తీరాలని జీరోవర్గీయులనడం. కాదు-విప్, బ్యాగీలతో రాజీపడ్డవాళ్లంటే దయచూపించరాదని డ్రీగాల్‌పక్షంవారిపట్టు. అయితే సైన్యంలో వారికి స్వతంత్ర ప్రాన్సుపక్షం అంటేనే అభిమానం అస్పష్టంగా వ్యక్తమౌతుంది.

ఆశ, నిరాశ

గత 24 గంటలలోగూడ ఆశ, నిరాశ గూడుకట్టాయి. సోమవారం ఎల్లాగో అల్లాగు జరిగి ప్రెంచికమిటీ సభ జరుగుతుం దని కనపడినది. జీరో సేనాన్ని సర్వసేనానిగను, డ్రీగాల్‌ను డిఫెన్సు మంత్రిగాను, నీ రెండువర్గాల వైపరీత్యాలు అగ్నిపుటంగా ఉంటూ పైకమిటీ నిర్ణయాలకు బద్ధులై ఉండే ఒక స్థితిలో కమిటీలో వాలమంది అనుకూల్యం కనుపడుతున్నట్లున్నది.

మంత్రికొందరిసభ్యుల రాక

అరెస్ పైవెక్, ఆంద్రిడిటేలెమ్, అడ్రిసిటెక్సియర్ అను మన్గురు ఫ్రెంచి కమిటీ సభ్యులు లండనునుంచి అల్జీర్సువచ్చారు. అమెరికానుంచి హెన్రీ బాసెట్ గారు వచ్చినారు. వీళ్లు ప్రతిష్టంభనను అంతమొందించగలరనిలండనులో అనుకుంటున్నారు. అల్జీర్సులోని వాస్తవపరిస్థితులు బహిర్ప్రపంచానికిగాని, బయటిఅభిప్రాయాలు అక్కడివారికిగాని చేరవు. విషాదాలంతో ఉన్న సెన్సారులే ఇప్పుడూ ఉన్నారు. ప్రజలకు వార్తలేమీ తెలియక అంధకారంలో ఉంటున్నారు. కమిటీ నిర్ణయాలతో నిమిత్తంలేకుండా వాలమంది సైన్యంలోనుంచి తొలగించబడటం విచారకరం.

జనరల్ నోగ్స్

లండన్, జూన్ 13:—

ఫ్రెంచిమిలిటరోకు పూర్వపు రెసిడెంటు జనరల్ నోగ్స్, ఆతనిభార్య రాబర్ వదలిపోయారనిహెచ్చరిపాతనిస్థానానే వ్యవహరిస్తారని సురాకో రేడియో చెబుతోంది.

డీగాల్ ఉద్బోధ

మిత్రరాజ్యదళోత్సవంనాడు డీగాల్ ఆర్డీన్సుమంచి ఇల్లా బ్రాడ్‌కాస్టుచేశాడు "ఆర్డీకాయుద్ధం ఆరంభం అవుతోంది. ఇప్పుడు ఫ్రాన్సుభవి స్వస్థమయ్యే వుంది. సమయం వచ్చినప్పుడు ఫ్రెంచివాళ్లంతా ఎదురు తిరుగుతారని ప్రత్యర్థులకు తెలుసు. ఇప్పుడు ఫ్రాన్సు మిత్రదేశాలతో కలసి జాన్యనిమోనుకు పోరాడుతోంది. మిగిలిన సమస్యలన్నీ మనం తర్వాతతేలుతాయి.

జీరో ఉద్బోధ

జీరోగారి క్రింది విధముగ బ్రాడ్‌కాస్టు చేసిరి:—

ఈనాటివరకూ విజయం మనదే. పరాజయాన్నయినా ప్రెంచికమిటీ క్రమంగా చేయగలదు. నేను ప్రెంచి భారీయుపతాకం మిత్రరాజ్యపతాకాలతో యుద్ధరంగంలో అంతకుమున్న చుదురుతోంది. మిత్రపతాకాలు రోమ్, బెర్లిన్, టోక్యోలలో ఎగిరే రోజు రాగలదు.

కమ్యూనిస్టుల విన్నపం

మన సమస్త ఖైదునుంచి విడుదలగానించి న 20 మంది కమ్యూనిస్టు డిప్యూటీ లీక్రింది ప్రకటన చేశారు.

"మనం కార్యోన్ముఖులం కావాలి. అధికార మమకారం, స్వార్థపరత్వం ఇంకమన కొద్దు. మనకు నియంతలజోక్యంవలదు. ప్రజాప్రాతినిధ్యం ఇనోధికంగా ఉండే రిపబ్లిక్ మనం నిర్మించేది."

ఉత్తరాన్నిక్కాలో సర్ గ్రిగ్

కైరో, జూన్ 13:—

ప్రధానమంత్రి చర్చిలుగారు నిన్న కాలమ్ముమను సంప్రతింపులకుగాను ఉత్తరాధ్రికాకు వచ్చిరి. అనుపద్రవులను సందర్శించి, కాలంచేసినవారిలో అధిక సంఖ్యాకులు వ్యక్తులై తిరిగి సైన్యంలో పనికి చేరగలిగినందుకు సంతోషము వెలిబుచ్చిరి.

లండనుపై శత్రు విమానదాడి

వ్రేలుడు బాంబులు వేయబడెను

లండన్, జూన్ 13:—

నేడు లండనునగర ప్రాంతంలో విమానదాడి హెచ్చరిక చేయబడెను. చాలాపెద్ద వ్రేలుడుబాంబులు వేయబడెను.

గతరాత్రి లండను పరిసర ప్రాంతమొకదానిపై బాంబులు వేయబడుటవల్ల ఇద్దరు మరణించిరి. కొందరికి తీవ్రగాయములయ్యెను.

ఇంగ్లాండులోని పైవృతి కోస్తాపట్టణము మీద నేడు తెల్లవారిజామున పెక్కులలో జర్మనువిమానాలు దాడిచేసెను. 6 మంది మరణించిరి. చాలామంది గాయపడిరి. రెండు క్రయిస్తవ ఆలయములపై బాంబులు పడెను. కెంటు జిల్లామీదకూడా గతరాత్రి శత్రువిమానదాడి జరిగెను.

గతరాత్రి ఇంగ్లాండు మీదకు వచ్చిన శత్రువిమానాలలో 4 పడగొట్టబడెను.

జర్మనీపై విమానదాడి

లండన్, జూన్ 13:—

జర్మనీలోని రూరు పరగణాలో బోధూనువిమాద మిత్రవిమానాలు బాంబులు వేసెను.

ఫ్రాన్సు ఉత్తరభాగములోను హాలండులోను కొన్నిచోట్ల బాంబులు వేయబడెను. శత్రు సముద్రతీరములోని నీటిలో మందుగనులు నాటబడెను.

ఈ విమానదాడులలో 24 మిత్రవిమానాలు కన్పించుటలేదు.

నేడుదయం జర్మనీలోని కీలమీదను బ్రెమెనుమీదను అమెరికను విమానాలు బాంబులు వేసెను.

గత వారంలో జర్మనువిమాన నష్టము

గత వారంలో ఇంగ్లాండు మీద నుయూరోపు ఖండంలోను ఉత్తరాఫ్రికాలోను మధ్య ప్రాచ్యంలోను 125 జర్మను విమానాలు పడగొట్టబడెను. కాని మిత్రవిమానాలు 111 నష్టమైనవి.

డ్యూసెల్డార్ఫుపై అగ్నివర్షం

బుధవారంరాత్రి జర్మనీలోని డ్యూసెల్డార్ఫుమీద తీవ్రమైన 4 ఇంజనుల బాంబుల విమానాలు యీ విమానదాడిలో పాల్గొనెను.

రూరు పరగణాలోని దుర్గరక్షణములను జర్మనులు చాలా ఎక్కువగా బందోబస్తు చేసిరి. అచట జర్మను విమానస్థావరములున్ను సర్చిలైట్లున్ను ఎక్కువగా చేర్చబడియున్నవి.

కీలలేవుమీదను బ్రెమెను లేవుమీదను బుధవారంనాడు పట్టపగలు 200 అమెరికను బాంబరు విమానాలు పంపబడెను. కీలవద్దనున్న జలాంతర్గాముల నిర్మాణాశ్రయములమీద విమానదాడి జరిగెను. 54 వేల పౌండ్ల బాంబులు ప్రతి నిమిషం వేయబడెను. ఇదిగాక లక్షలకొలది చిన్నబాంబులను పందలకొలది ఇతర వ్రేలుడు బాంబులను వేయబడెను. గొప్ప విమానయుద్ధం జరిగెను. 26 బాంబర్లు మనవి నష్టమయ్యెను. బిల్లెఫెల్డ్ హోబెనుమీదను కాస్సు హోబెనుమీదను బాంబులు వేయబడెను. 5 జర్మను పోరాట విమానాలు నష్టమైనవి.

గోబెల్సుగారి భవనంమీద బాంబులు

స్టాకుహోం, జూన్ 13:—

బర్లినునగర పరిసరప్రాంతమును దాటాలెనద్దనున్న గోబెల్సుగారి, మందిరంమీద బాంబులుపడి అది ధ్వంసమయ్యెను.

బర్లిను నగరంలోని చాలా ముఖ్యమైన పెద్దవీధులు అనగా ఫ్రెడరిక్‌స్ట్రాసు, విల్హెల్మ్‌స్ట్రాసు, క్రాసెన్‌స్ట్రాసు, చాలా ధ్వంసమైనవి. సెంట్రలు హోటలు నేల మట్టమైనది. బర్లిను రుట్టు ప్రక్కల ప్రాంతాలుకూడా ధ్వంసమైనవి. నీమెన్స్ కంపెనీ (విద్యుచ్ఛక్తి యంత్రాలు తయారుచేసే కంపెనీ) తాలూకు ఫ్యాక్టరీలు ధ్వంసమైనవి.

బిస్కే సముద్రంమీద విదూన యుద్ధం

బిస్కే సముద్రంమీద నేడుదయం విమానయుద్ధం జరిగెను. ఒక జర్మను విమానము సముద్రములోనికి పడగొట్టబడెను.

సమ్మెటు ఆణచేశాసనం ఆమోదింపబడెను

వాషింగ్టన్, జూన్ 12:—

ప్రభుత్వాధికారమునగల యుద్ధ పరిశ్రమలలో సమ్మెలు జరుగకుండునట్లు చేయుటకును పైత్రిపాటు పరిశ్రమలలో వాటిని అరికట్టుటకును ఒక శాసనమును అమెరికా సెనెటు యీ నాళ 55-22 ఓటులతో ఆమోదించి శ్వేతభవనానికి పంతకమునకై పంపెను.

ఇరాన్ ప్రభుత్వంతో నూనెకంపెనీకొత్త ఒడంబడిక

టెహరాన్, జూన్ 13:—

యుద్ధం ముగిసేవరకు సాలుకు 40 లక్షల పౌండులు ఇరాను ప్రభుత్వానికి ఆంగ్లో ఇరానియను కంపెనీ యిచ్చునట్లు ఒక కొత్త ఒడంబడిక చేసుకొన్నది.

చేతికాగితం

స్పెషలు ఆఫీసరు నియామకం

మదరాసు, జూను 14 —

టి. వెంకాజీగారిని చేపకు స్పెషలిస్టుగ నెలకు రూ 500 జీతంపై ఏడాదివరకు ప్రభుత్వంవారు నియమించిరి. వీరు చేతిపరిశ్రమలో కాగితం ఎక్కువగ తయారుచేయుటకు మంచిస్కీము తయారు చేయ నిరూపింపబడిరి.

ఉద్యోగుల మార్పు

ఎన్. నరసింహాచారిగారు, కో-ఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారుగారు చిత్తూరు కడపజిల్లాల స్పెషలు డివిజనలు ఆఫీసరుగ నియమింపబడిరి.

ఈ దినపత్రికలు జిల్లా వ్యవసాయశాఖ ఉద్యోగులుగ నియమింపబడిరి:—

వి. కె. సుబ్రహ్మణ్య మొదల్యారుగారు, కర్నూలు. ఎం. పి. శేషగిరరావుగారు, విశాఖపట్నం జిల్లాలో కాయగూరలు కాపీయుటకు; వి. అన్నయ్యరామయ్యగారు, ఏలూరు. ఎస్. వెంకట్రామయ్యగారు, నెల్లూరు. పి. ఎ. వెంకటేశ్వరయ్యగారు, గుంటూరు.

వి. ఎల్. నారాయణస్వామి నాయుడుగారు, కడప పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు జూను 15-వ తేదినుండి 9 నెలలు సెలవొసంగబడిరి.

యం. యు. సి. హాకీ

పైపందెములలో మొన్న సాయంత్రం యం. యస్. యు. రైల్వే(ఎ)జట్టు బెంగ్లూరు బ్లూస్ జట్టును 2-0 గోలులతో ఓడించెను.

నిన్నసాయంత్రం బెంగ్లూరు స్పోర్ట్సు క్లబ్బు లికాట్సు జట్టును 1-0 గోలుతో ఓడించెను.

నగర పోలీసుల జట్టు ఎగ్మూరు రిక్రియేషను క్లబ్బును 8-1 గోలులతో ఓడించెను

సేషనలు ఫ్రంటు చవుకడంకాణం

జాతీయ యుద్ధరంగంవారు యేర్పాటు చేసిన బియ్యం నవుక దుకాణం ఒకటి కట్టపు బి. హార్వీగారిచే తెరువబడెను. రాయపురం సూర్యనారాయణ శెట్టి వీధిలో యీదుకాణాన్ని తెరుస్తూ యుద్ధప్రచారణ కాను డైరెక్టరు హార్వీగారు, రెండు వారాల క్రిందట తాను తెలిపినట్లు నగరంలో బియ్యం సరకు ప్రజలకు సరిపోవునంత కలదనియు, కొనేటప్పుడు ప్రజలు తొందరపడకుండా, గుంపులు గూడేరకుండా కొంటె అందరికి దొరకు ననియు, ఎంత కావాలో అంతే ప్రతిదినం కొంటూవుండడం మంచిదనియు చెప్పిరి.

* * *

ఆహారపదార్థాల సరఫరా సమస్యగూర్చి చర్చించుటకు నిన్న సాయంకాలం తిరువళ్లిక్కేణిలో క్రిసెంటు హోటలందు జరిగిన పబ్లిక్ రంగసభకు అధ్యక్షత వహించిరి.

బియ్యము రవాణాను చేయాలు జిల్లాలమధ్య తొలగించవలెననియు, మిలిటరీవారు బండ్లసౌకర్యాలు చేయాలనియు, ఉన్నతాధికారులుగనున్న వారికి నిజపరిస్థితులు తెలియవలెననియు ఫోనులుగారు ఉపన్యసించిరి.

అగ్యతు లుపన్యసించుచు, సరకు తక్కువగ యుండుటకు అనేక సార్లు ప్రకటించి ఇండియా ప్రభుత్వంవారు ప్రజలలో భీతి లిగించిరనియు, గవర్నరుగారు గూడ దీనిగురించి ప్రసంగించిరనియు, కేవలం మాటలవల్ల ఈ సమస్య పరిష్కరింపబడదనియు, కలక్టరుగారికి ప్రజలు పెద్దలు తోడ్పడాలనియు చెప్పిరి.

క్రొత్త పైరులుగల మోటారుల విక్రయం

పైరుతేనునింగు ఆర్డరుప్రకారం కొత్త పైరులు ట్యూబులుకొని అమర్చిన మోటారు కారులను అధికారుల అనుమతిలేనిది విక్రయించరాదని యిటీవల ప్రభుత్వంవారు వుత్తరువు చేసియుండిరి.

అత్యవసరంగా మోటారు వాడుకోవలసినవారికి యిచ్చిన పైరులు, అవసరంతీరి వారికి మోటారుతోగూడ అమ్మివేయుట జరుగకుండుటకై యీ వుత్తరువు చేయబడినది. క్రొత్త పైరులు కొన్నకొద్దిరోజులలోనే వాటిని మోటారుకి అమర్చి యిరువురకు అక్రమ అమ్మివేయుట కొందరు చేయుచున్నారు. పైరు తేనునింగు ఆర్డరును వుల్లంఘించుటకే యిట్లు చేయుచున్నారు కావున యిటువు మోటారు బండ్లవికారు మార్చుట అధికారుల స్వాధీనంలో జరగాలని వుత్తరువు చేయబడెను. అని ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

కృష్ణాజిల్లా బోర్డు పునరుద్ధరణ

బందరు, జూను 12 —

ప్రస్తుతము స్పెషలు ఆఫీసరుగారిచే పరిపాలింపబడుచున్న కృష్ణాజిల్లాబోర్డు తిరిగి పునరుద్ధరణ కలుగనున్నదనియు, ఎంబాటు చేయుటకే త్వరలోనే జరుగునదనియు అధికారులగల తావులుండి తెలియుచున్నది

(స్వ వి)

బంగారు వెండి ధరలు

దేవుపురి, జూన్ 14:— 1-0 గం.

పవరను 1-8	(తోలు ధర)	60-0-0
పవరను 1-8	(నిల్లర ధర)	60-4-0
పెట్లా బంగారు	(తులం)	84-8-0
గోల్డు మూసా తులము 1-8		88-8-0
సీమబంగి తులము 100-8	(రాడి)	127-4-0
వెండి తులం	1-8	1-4 6

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి సన్సు
రాజమండ్రి.

ప్రకటన

భేషధములను తయారుచేయు దినములన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియజేయడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

స్వామీస్ బాలజీవన్
పసిబిడ్డలు
ఈ ఉడుకు
తాపపు తాకిడిని
తట్టుకోగల్గుటకు
స్వామీస్ బాలజీవన్
ఇవ్వండి.
వారిని పొగ్యపెట్టండి.

1 బా॥ రు 0-7-0 4 బా॥ రు 1-6-6.

అప్పాజీ కుమార్ ఫార్మసీ
నర్సాపురం.

దివ్యమైన తరుణం
— గుడ్డ తునకలు —

సిల్కుమిక్సు నెం. 333:- ఇందులో సటిన్, మొరోక్కో, లేక్-ప్యాన్, అంకాపాసు తదితరరకాలు కలవు పరిశ్రాత్తి డిజైనులు. 1½ గజాలు మీటరు 10 గజాలు. 100 పాసులు రు. 1450/- 50 పాసులు రు. 730/- 20 పా॥ రు 295/- 10 పాసులు రు. 150/-

మేలురకం మిక్సు నెం. 444:- నూతిరకం—పట్టుగుడ్డలు, పాప్లిన్, స్ప్రింట్, చెక్కవగైరా కలవు. పొడవు 2 గజాలు మొదలు 10 గజాలు.
100 పాసులు రు. 700/- 50 పాసులు రు. 360/- 20 పా॥ రు 145/- 10 పాసులు రు. 75/-

కాటన్ మిక్సు నెం. 666:- నూటొకుడ్డలు, చొక్కాగుడ్డలు, లాంగ్‌క్లాత్సు, జాలి, నూలుబ్లాంకెట్లు కలవు. 2 గజాలు మొదలు 10 గజాలువరకు వుండును.
200 పా॥ రు. 675/- 100 పా॥ రు. 340; 50 పా॥ రు. 175 20 పాసులు రు. 72/-

బ్లేడ్ మిక్సు నెం. 777 రు॥ బ్రిక్, కాకి, పర్టింగు, లాంగ్‌క్లాత్సు, జాలి, నూలు బ్లాంకెట్లు కలవు. 1 మొదలు 5 గజాల పొడవు
200 పాసులు రు. 540/- 100 పా॥ రు. 275/- 50 పా॥ రు 140/- 20 పా॥ రు. 58/-

మరా—ప్రతి ఆర్డరుకును బాగ్గదపడు పాస్టు ముందుగా పంపబడును. మీరకో మొత్తము ఒ. పి. పి. లేక బ్యాంకుద్వారా పంపవచ్చును. అంగీకరింపబడిన ఆర్డర్లు దూ స్టాపులో సరకులు పుష్కళ పంపబడును. మూలధరలనుబట్టి రేట్లు మారవచ్చును. రేట్లన్నియు బొంబాయి ఎఫ్. ఒ. ఆర్.కు పంపబడును.

VERMA BROTHERS, 6, G. Building.
Ambewadi, Girgaon, Bombay 4.

మీ బిడ్డకు లివర్, స్ప్లీన్ (బల్ల) వ్యాధి యున్నచో

శ్రీ తరక వైద్యశాస్త్రపు మందులు విరివిగా మరియుండిన సమయమందు, యీరోగమునకు మాత్రమే లివర్, స్ప్లీను వ్యాధిని అద్భుతముగ నివారణకు లేగల్గినటువంటి ఒక అద్భుతమైన అమ్మి సెంకటరామయ్యగారిచే కనిపెట్టబడిన, యీబొదరాజనుగతిరోగపదార్థములతో, శిలాజతి వ్యాధిగ్రస్త శిశువులను కష్టించి, భారతదేశ మందంతటనున్న ప్రసిద్ధి వైద్యులతో మిళితి కాని యీ యౌషధమునిచ్చి జమిందారి

లివర్ క్యూర్ వాడుడు

అన్ని కోట్ల అమ్మబడును.

జమిందారు వెంకటరమణయ్య & సన్స్
మైలాపూరు, మద్రాసు.
బ్రాంచి ఆఫీసు: కుంభకోణం. బ్రాంచీలు:- కలకత్తా, లాంబాడా, బెంగళూరు, తిరుచినాపల్లి, లోపు, విజయనగరం

ఆంధ్రదేశ వార్తలు

వత్తికొండ

జూన్ 8:— శ్రీయుత కృష్ణరావు పోస్టుమాష్టర్ గారిని సన్నికి బదలీ చేయుట వల్ల పురజనులు వారికి ఆ పార్టీ నొసంగిరి. వీరిని గురించి శ్రీ హెడ్మాష్టర్ రామానందరావుగారును, శ్రీ వనం శంకరశర్మగారును ప్రశంసించి పుష్పమాలల చేత బహూకరించిరి. (స్వ. వి.)

అనకాపల్లి

జూన్ 6:— ఇండోకమ్మర్షియల్ బ్యాంకు ఏజెంట్ శ్రీ ఎం. ఆర్. నారాయణ అయ్యంగారు కంసవరంకు బదలీకాబడిన సందర్భములో వారి గౌరవార్థము స్థానిక వర్తక ప్రముఖులు నేడు శ్రీ కడిమిశెట్టి వీరన్న సన్నవారి మేడపయిని అల్పాహార విందొసంగిరి. (స్వ. వి.)

పెద్దాపురం

జూన్ 8:— శ్రీ సుప్పన అంకయ్య, పరిదే వీరభద్రంగార్లు పురపాలక సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులును ఏకగ్రీవముగా ఎన్నుకోబడిన సందర్భమున దేవాంగ వర్తక సంఘమువారు సుమారు రెండువందలమంది పురప్రముఖులకు నిన్నరాత్రి విందొసగిరి. (స్వ. వి.)

తిరుపతి

జూన్ 10:— ఆంధ్రరాష్ట్ర హిందూ మహాసభ ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీయుత వారాయణా చార్యులుగారు బెజవాడనుండి 5 వ తేది బయలుదేరి కల్లూరు, ఆంధ్ర, మద్రాసు జిల్లాలలో ప్రచారము గావించి ఈ దినము యిచ్చటికి వచ్చిరి. (స్వ. వి.)

నరసారావుపేట

జూన్ 8:—స్థానికవ్యాపారస్థులు శ్రీ పాట్టాభి సీతారామయ్యగారును, శ్రీ॥ కే॥ కిళల నరసయ్య సోదరులు శ్రీ రామమూర్తి వగయిరావారును ప్రతిదినమును సుమారు నూరువందలమంది దిక్కులేని దీనులకు తమ తమ యింట్లకద్ద జావబోయుచున్నారు. (స్వ. వి.)

బళ్లారి

బళ్లారి, జూన్ 12:—

బళ్లారిలో గత 20 సంవత్సరములుగా దైనికపత్రికా కౌలికుగా పనిచేయుచున్న, శ్రీ కట్టా శ్యామరావుగారిని, బళ్లారిజిల్లా సేవలు వార్ఫుటు లెక్చరర్‌గా ప్రభుత్వమువారు నియమించిరి. వీరుచార్జీ విడువవారం గైకొనిరి. (స్వ. వి.)

రాజమండ్రి

జూన్, 10:— నగరాభ్యుదయ రచయితల సంఘము జూన్ నెల 3 తేదీ జరుపబడిన సభలో శ్రీ శ్రీకంగు శ్రీనివాసరావుగారు ఆధ్యయన రచయితల కర్తవ్యముగూర్చి ఉపన్యసించుచు దేశస్వాతంత్ర్యమునకు భావి భాగ్యోదయమునకు దేశమును రక్షించే వీరునితో సమానస్థానము రచయితలు గూడా అలంకరించవలెనని.

శ్రీ శ్రీనివాసరావుగారు తాము రచించిన గీతములు పాడినపిమ్మట సభముగిసెను. (స్వ. వి.)

అతివృష్టి—అనావృష్టి

ధర్మవరం, జూన్ 12:—

ఇళ్ళ—డికి 20 మైళ్ల దూరమున నున్న వాడితోట గ్రామప్రాంతమున మేనెల తుది వారమునను జూనునెల మొదటి వారమునను దాదాపు 13 దుక్కులవాన పడి భూములన్నియు ఊటలూరుచు సేద్యమునకు ప్రతిబంధకము కలిగినది. కాని ఈ ప్రాంతము తగిన వానలేక సేద్యమున కనుకూలము తక్కువగానున్నది. ఒకేజిల్లాలో నింత వైపరీత్యము. (స్వ. వి.)

కడపలో బియ్యం రేషనింగు

కడప, జూన్ 9:—

ఈ నెల 10 వ తేదినుండి కడపలో బియ్యము రేషన్ ప్రారంభమగునని ఇదివరకే తెలియజేయబడినది. కడపజిల్లా కలెక్టరుగారైన మిస్టర్ హెచ్. మిషెల్‌గారు కడపతాలూకాలో యుండు పాతకడప, పెదమీరాపల్లె, ముంగళపల్లె గ్రామములలో యుండు కొప్ప రైతులకు ఇండియా రక్షణ చట్టము క్రింద వారికి ఎక్కువగా యుండు కర్రలు గాని లేక బియ్యము కొని ఇదివరకే తెలియపరచినటులు కలెక్టరుగారి స్వాధీనము చేయవలెనని నోటీసులను జారీచేయుచున్నారు. ఇందువల్లపలియవంత భాగ్యము చిక్కవలెనియు, ప్రజలకు బియ్యము చిక్కుటయందు కష్టముండ జాలదనియు తలంచుచున్నారు. నెలకు రు 30/- లేక అంతకు తక్కువ ఆదాయముగల ప్రజల సంఖ్యను కడపన్యూసిలో అధికారులు జిల్లా కలెక్టరుగారు తెలియపరచియున్నారు. ఆట్టిక ప్రకారము చేయనిచో కార్డులు పంచివెట్టబడును. జిల్లాలో పలుప్రదేశములలో బియ్యమునకు చాల కష్టముగా యున్నదని తిరిగిట్టులు చేరుచున్నవి. (స్వ. వి.)

ఆంధ్ర ఆయుర్వేద సమ్మేళనము

రాబోవు సమావేశానికి హైదరాబాదు ఆహ్వానం

రాజోలు, జూన్ 12:—

నేటితో ఆయుర్వేద సభలు రాజోలులో పూర్తి అయినవి. ఇకముందు జరగవలసిన కార్యక్రమమును సభవారు నిసలుగా సిద్ధపరిచారు. సభలో ముఖ్యమైన తీర్మానాలు చాలా ఆమోదింపబడెను.

యోగ ప్రదర్శనం

మైసూరు యోగశాల డైరెక్టరు కృష్ణమాచార్య గారు కొంతమంది శిష్యులతో రాజోలు వచ్చి యోగాభ్యాసమును గురించిన వివరముల నన్నిటిని సభకు వచ్చినవారికందరికిన్ని తెలియజేశారు. యోగాసనములు మొదలగు వాటిని చేసి చూపించారు. వీరి నీపభళను పంపినందుకు మైసూరు మహారాజుగారికిన్ని దివానుగారికిన్ని సభవారు కృతజ్ఞతను తెలిపారు.

రాయలసీమకు వైద్యులు

రాయలసీమలో కొటకం యేర్పడినందువల్ల అక్కడిజిల్లాలలోని ప్రజలకుచికిత్సచేయడానికి కొంతమంది వైద్యులను రాయలసీమకు పంపడానికి సభవారు నిశ్చయించారు.

ఆహ్వానం

ఆంధ్ర ఆయుర్వేద మహాసభను వైజాము సంస్థానంలో హైదరాబాదు నగరంలో యీసారి జరుపవలెనని హసీం జనార్దనం గారు ఆహ్వానించారు.

భారత ఆయుర్వేద మహాసభను ఆంధ్ర దేశంలో జరపవలెనని సభవారు భారత ఆయుర్వేద మహామండలివారిని కోరారు. (స్వ. వి.)

గొప్పయింట వివాహం

గుడివాడలో కోటంరాజు రామారావుగారి కుమార్తె వివాహం

మచిలీపట్నం, జూన్ 14:—

లక్నోలో నేషనల్ హెరాల్డు, ఆంగ్ల దినపత్రికకు ప్రధాన సంపాదకులైన కోటంరాజు రామారావుగారు తమకుమార్తె వసంతకుమారిని జిల్లాబోర్డు సభ్యులైన ఎం. నూర్యనారాయణగారి కుమారుడు ఎం. వి. కే. శర్మగారికి చ్చి యీ నెల 11 వ తేదీ గుడివాడలో వివాహం చేశారు. నేషనల్ హెరాల్డుపత్రిక యజమానులు పద్మశ్రీ కృష్ణనారాయణ అగర్వాలా, విజయనగరం మహారాజకుమార్ పద్మ విజయ ఆనంద, పౌరవాసు రాజా కౌస్డుండకుమార రాజా గార్లున్ను రామారావుగారి పోడమనుడు కరాచీలో సింధు ఆబ్జర్వరుపత్రిక ప్రధాన సంపాదకుడున్ను అయిన కోటంరాజు పున్నయ్యగారున్ను మరి పెక్కుమంది సన్నిహితులు పెళ్లికి విచ్చేసి వధూవరులకు శుభాశీర్వచనములు పలికిరి. పెండ్లి సందర్భములో వచ్చిన పెద్దలకు విందొసంగిరి.

విశాఖయాత్రలోనే

నిడుబ్రోలు, జూన్ 12:—

నిడుబ్రోలు నివాసియగు రవ వరపు వెంకట సుబ్బయ్యగారికి పుంగనూరు వాస్తవ్యులగు కంటేటి పట్టాభిరామయ్యగారి పోడశి లక్ష్మి॥ పాణిగ్రహణ మహోత్సవము విశాఖపట్టణములో వివాహము జరుపబడెను. (స్వ. వి.)

రీ సెటిల్మెంటు హెచ్చింపులు

రద్దుకావలెనని రాష్ట్ర రైతుసంఘ కోరిక

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

మద్రాసు ప్రభుత్వము 1943-44 సంవత్సరపు ఆదాయ వ్యయ అంచనా పట్టికలను ప్రభుత్వ ఆదాయాన్ని పూర్వదానికి 1931 నుండి ప్రజాందోళన ఫలితంగా నిలిపియుంచిన రీ సెటిల్‌మెంటు రేట్లను రూపాయికి 0-3-0 ల్యాండు సెస్సును వసూలు చేయడానికి నిర్ణయించింది. ఇంతేగాక కాంగ్రెసు ప్రభుత్వము తగ్గించినరూపాయికి 0-2-0 నీటి తీరువానుకూడా, కృష్ణా ఉభయగోదావరి, గుంటూరుజిల్లా డెల్టా ప్రాంతాలలో తప్ప మిగిలిన ప్రాంతములో రద్దుచేసింది.

కొలాసనుగ్యంగా పరిస్థితులనుబట్టి రైతుల ఆదాయము హెచ్చిందా, తగ్గిందా లెక్కవేసి దానినిబట్టి రైతులపై పన్నులను తగ్గించాలా అనే విషయం నిర్ణయించడానికి రీ సెటిల్‌మెంటు పద్ధతి ప్రారంభమైనా, రీ సెటిల్‌మెంటు జరిగినప్పుడల్లా పన్నులు హెచ్చింపవలెనే సాంప్రదాయంగా వస్తోంది. ఈ విషయాన్ని 1937 లో ప్రభుత్వం చేసిన మాన్షుబ్యాంకు కమిటీయే ఖండించి 1914 తరువాత జరిగిన రీ సెటిల్‌మెంట్లను రద్దుచేయాలని, కృష్ణా గోదావరి డెల్టాలలో నీటితీరువా తగ్గించాలని సూచనలిచ్చింది.

ప్రభుత్వవాదంలోని లోపం

నీటిని ఆధారంగా తీసుకొనే కాంగ్రెసు ప్రభుత్వము రీ సెటిల్‌మెంటును తాత్కాలికంగా రద్దుచేసింది. ప్రభుత్వము నియమించిన కమిటీయే రీ సెటిల్‌మెంటును రద్దుచేయాలని సూచన లిచ్చినప్పుడు, ప్రభుత్వం యింకా రీ సెటిల్‌మెంటు రేట్లను ప్రవేశపెట్టి చూడడం అన్యాయము. మరల సెటిల్‌మెంటు రేట్లను ప్రవేశపెట్టుటలో ప్రభుత్వవాదన ఏమిటి? రైతు పండించు ధాన్యం ధర విపరీతంగా పెరుగుటవలన రైతు యిప్పుడు యుద్ధంవలన హెచ్చుమైన ప్రభుత్వవ్యయాన్ని భరించగలడని ప్రభుత్వవాదన.

నేటి రైతు అర్థికస్థితి

ఇదినిజమేనా? నేడు ధాన్యపుధర కిట్టింపు పెరిగినా రైతు కొనవలసిన యితరవస్తువులగు అంగీ బట్టలు, మందులు, వ్యవసాయ పనుముట్లు కనుండి 10 రెట్లధరకు పెరిగినాయి. 1940 వరకు ధాన్యపుధర తక్కువగా వున్నా రైతు కొనవలసిన యితర జీవితావశ్యక వస్తువులు ధాన్యపుధరకు అందుబాటులో వుండేవి. దొరికేవి. నేడు యితర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం, మార్కెటులో దొరకడం జరుగుతోంది. పెరిగిన ధాన్యపుధర వలనటినీ రైతు అనుభవించుట లేదు. తిండిగింజలు, లేక మధ్య దళారీలు అనుభవిస్తున్నారు. రైతులు తమ అత్యావసరాలకు కర్మాలలోనే తక్కువ ధరకు అమ్మవలసి వస్తోంది. వీటన్నింటిని ఆలోచిస్తే నేటి రైతుస్థితి చాలా దుర్భరంగా వుంది. సరకారాయం 1939-40 కంటె ఎంతో తగ్గింది. మధ్యకరగతి రైతులే కనీస మానవ జీవితాన్ని జీవించడం కష్టంగా వుంటే, యిక నూటికి 80 మంది బీదరైతుల విషయం చెప్పకలసిన అవసరంలేదు.

నీటితీరువలో తగ్గింపును రద్దుచేయడం అన్యాయం

నాన్ డెల్టాయిత ప్రాంతాలలో నీటి తీరువలో రూపాయికి 0-2-0 మినహాయింపు రద్దుచేయడం ఘోరం. దీనివలన క్షామము కలుగుచున్న చిత్తూరు మెదలగుజిల్లాలలో పిన్నులు పూర్తి కమీషను యిచ్చి, పశువులను కొనాడి, వ్యవసాయమునకు పెట్టుబడి పెట్టవలసిన యీ సమయంలో, యిదివరకు అనభివృద్ధి యుయున్న కమీషన్ రద్దుచేయడంవలన రైతుల స్థితి మరింత అధ్వాన్నమైనది. కాబట్టి ఆహారము కొరతపడి ఆహారమునకు ప్రజలు పరగవులెత్తుచున్న ఈ సమయంలో, రీ సెటిల్‌మెంటు రేట్లను ప్రవేశపెట్టుటద్వారా, ఉత్పత్తిలో ప్రధానపాత్రధారులగు రైతాంగాన్ని దెబ్బకొట్టి కరవుకు తగ్గకుండ కలిగించుటే అవుతుంది. కాబట్టి వెంటనే ప్రభుత్వము రీ సెటిల్‌మెంటు హెచ్చింపులు రద్దుచేయాలి. అని యీ కమిటీవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

బళ్లారిజిల్లాలో డ్రామనివారణ పనుల్ని

బళ్లారి, జూన్ 12:—

ఈజిల్లా కరువుపనులలో ఇప్పుడున్న జన సంఖ్య 1,69,168 వరకూ పెరిగినది. 21 మరకాము లున్నవి. ఇంకనూ మరకాములను పెట్టుట కాలవ్యయమునకు కారణము ఇతరజిల్లాలనుండి యీపనులకు నియోగింపబడిన ఉద్యోగులు పరాకాలులో పనిలో నేర్పకపోవుటయే అని అధికారులనికేక తెలుపుచున్నారు. కొంతమంది సూచించు పనులను త్రవ్వుటకై హగరి తీరములలో ఉపయోగింపబడుచున్నారు. మేతలేకపోలు లేరుపడినవి. వానలు కురిసినను కాటకపు జనసంఖ్య తగ్గుచూచనలు పొడగట్టలేదు. (స్వ. వి.)

కదిరి హైస్కూలు

మూలధనం వసూలైనది

అనంతపురము, జూన్ 11:—

కదిరిలో ఒక హైస్కూలు స్థాపించవలెనని ఎన్నాళ్లుగానో ప్రజలు చేసిన ఆందోళన నేటికి ఫలించినది. కదిరిలో హైస్కూలు స్థాపించవచ్చునని ప్రభుత్వము నుండి ఉత్తరువు వచ్చినది. ఈ నెల 15 వ తేదీన విద్యాశాఖ డైరెక్టరుగారిచేతనో డిప్యూటి డైరెక్టరుగారి చేతనో ప్రారంభింపబడును. కదిరి పురజనులు ఈ కార్యమునకు పదివేల రూపాయల విరాళములు వసూలుచేసి యిచ్చిరి. ఈ సంవత్సరము మూడు జాలను ఫారములు మాత్రము ప్రారంభింపబడునని యును, మరు సంవత్సరము రెండుఅయిదు ఫారములు ప్రారంభమగుననియు ఈవిధముగ క్రమేణ హైస్కూలు స్థాపింపబడునని తెలియుచున్నది. విద్యాబోధన (మీడియం) ఇంగ్లీషులోను నుండునట. తెలుగు మొదలగు మాతృభాషల ద్వారా విద్యాబోధన ఎక్కువ కష్టమని కావలసి వచ్చునని ఈ ఏర్పాటు చేసినట్లున్నది. కదిరి పెద్ద పట్టణం. వ్యాపారస్థానము కాబట్టి హైస్కూలు క్రమముగా అభివృద్ధిగా వచ్చుననియే ఊహింపబడుచున్నది. (స్వ. వి.)

బందరులో అకస్మిక మరణము

బందరు, జూన్ 12:—

కృష్ణా కలెక్టరుగారైన రావుబహద్దూరు శ్రీ పి. మహంతిగారి 5 సం॥ వయస్సుగల పుత్రుడు "మెనింజైటిస్" వ్యాధిచే ఒకదినము బాధపడి అకస్మాత్తుగా నిన్న మధ్యాహ్నము పరమపదమునొందినదని తెలుపుటకు చింతిస్తున్నాను. (స్వ. వి.)

పోలీసు కాన్సుటేబిలు హత్య

అనంతపురం, జూన్ 13:—

ఉరవకొండలో మొన్న సాయంకాలం అయిదుగంటలప్పుడు ఒక పోలీసు కాన్‌స్టేబిలును మహమ్మదీయ యువకు డొకడు కత్తితో పొడిచెను. కాన్‌స్టేబిలు చనిపోయెను. పొడిచినవాడు నిన్న సాయంకాలం వరకు కొరకలేదు. (స్వ. వి.)

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూన్ 14:—

(581 పా॥ బా॥ 1-8 ఎక్సు కోస్టాగ్జింగులు)		
కొత్తరకం మెషికాపక్కు ఆఫీసురకం		
,, ,, ,,	89-4-0	90-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		ఫ్లాకులేదు
ఎక్స్‌పెల్లర్	184-0-0	
కొంకోయనూనె 88 పౌనులు గల పిప్పా 1-8	17-4-9	
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు బర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం		215-0-0
చక్కెర		
కాకినాడ	42-9-3	44-15-9

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, జూన్ 14:—

జపాను పట్టుపలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ.	పై
64/2 ఎస్పాక్ చలవరకం	48-0-0	
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150	(5) ఫ్లాకులేదు
(150 నెం. 1) జోడి		,,
2/150 ఫ్లార్ ఎలిఫెంటు (10 పౌనులు)		
జపాను రెయాన్ నూలు		ఫ్లాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	24-8-0	
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు		ఫ్లాకులేదు
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	29-0-0	
80 నెం (5 పౌనులు)	46-0-0	
(శోయంబట్టూను మిల్లునూలు)		
మదరాసు ధరలు		
20 కాట్సిక్ (10 పౌ॥ కట్ట)		ఫ్లాకులేదు
20½ కలోడియా (10 పౌ॥ కట్ట)	24-0-0	
40 నెం కామధేను (10 పౌ)		ఫ్లాకులేదు
40 నెం సోమసుందరం (10 పౌనులు)	29-8-0	
40 నెం కొచిన్ (10 పౌనులు)		ఫ్లాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)		,,
60 నెం కొతారి	28-12-0	
60 నెం ధనలక్ష్మి (5 పౌ)		ఫ్లాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)		,,
80 నెం. పయనీరు (5 పౌనులు)		,,
80 నెం.		,,
100 నెం. పయనీరు		,,
,, ,, ఇతర రకాలు		,,
28 నెం (10 పౌ)	26 8-0	
30 నెం ,,	27.8-0	
32 నెం ,,	28-0-0	

అనర్హుతో ఉత్తీర్ణుడైనాడు



మోహియుద్దీను చరిత్ర వినండి. అతనికి తలనొప్పి, మందుతిలేనను జంటపడేవరకు మంచి అభివృద్ధిలోకి వచ్చే లా స్టూడెంటుగా వుండేవాడు. యెప్పుడూ చదవటం, ఆలోచించటంవల్లనే ఆ జబ్బొచ్చింది దక్షిణి - అందుచేత రోగాన్నట్లు సెలవు తీసుకుని మళ్లీ పని ప్రారంభించే సరికి తలనొప్పి మళ్లీ ప్రత్యక్షం. అతని గురువు పాథాలజీ పరీక్షలో అతను కృష్ణన్ బాబులొక్క "అనుదిన అల్ప మోతాదు" రహస్యం విన్నాడు. ప్రయత్నించి పుచ్చుకోటం ఆరంభించాడు. కని పట్టలేనంగా పరిచేసింది. మనస్సు నిర్మలంగా వుంది, శరీరం ఆరోగ్యంగా వుంది. సూక్ష్మగ్రాహి వినాడు. మోహియుద్దీన్ పరీక్షలలో ఆనందంతో పాసైనాడు. అతనిపై యితరులకు ఈర్ష్య పుట్టింది కృష్ణన్ సాల్టులో అనుదిన అల్ప మోతాదే! మీ రెండును వాడి చూడండి!—ప్రొద్దున్నే టీలోగాని, ఒక అర్థగ్లాసు వేడినీళ్లలోగాని ఒకటికి కడుపునిండ త్రాగితే మీకే ఆశ్చర్యం కల్గునంత అభివృద్ధి కల్గుతుంది.

కృష్ణన్ సాల్టు

Kruschen Salts

వేజీలు వస్తుగుణప్రకాశిక 1168 పెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగురచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము నుపరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపుచిరునామా వారికి మేమే భద్రపరిచి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.

మరొక జయప్రదమైన సంవత్సరం
1942 సంవత్సరములో
క్రొత్త వ్యాపారం
రూ. 9,50,00,000 లకు మించినది
ఇండియాలో గొప్పదియు, బలిష్ఠమైనదియు నగు
ఈ జీవిత భీమాసంస్థ గావించుచున్న
సేవ, రక్షణలయందు గల ప్రజావిశ్వాసము,
ఆదరణాభివృద్ధికి యిదే నిదర్శనము
ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.
ఇండియాలో స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి
బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, అస్క్రియన్ పిఫ్. కె.టి. మద్రాసు.
"గ్రేస్ విల్లా", స్టేషన్ రోడ్డు, గుంటూరు.

"డాక్టర్ మహాంబ్స్ టైటోనిక్సు" నుపయోగించి
నిజమైన దాంపత్య సౌఖ్యమును చవిచూడండి.

యౌవనంలో మీరు తప్పుత్రోవలలో పడి మీ శక్తిని కోల్పోయినట్లయితే, "డాక్టర్ మహాంబ్స్ టైటోనిక్సు" నుపయోగించి మీ రాశిని తిరిగి పొందడం సందేహం లేదు. ఫలితములకు గ్యారంటీ కీటిని మీరు క్రమంగా సేవిస్తే మీ శరీరతత్వంలో అత్యద్భుతమైన మార్పు కలుగుతుంది. మీ దేహమునకు తగినంత శక్తితో తేజరిల్లుతారు. నిద్రలేమి, నపుంసకత్వం, వీర్యాల పోగొట్టుట, మూత్రబాధ్యం, జ్ఞాపకశక్తి నష్టం మొదలైన రోగాలకు "డాక్టర్ మహాంబ్స్ టైటోనిక్సు" నమ్మకమైన ఔషధం. ఒక పెట్టెలో మంచి శక్తివంతమైన పని చేయగలవు. రోగములను పూర్తిగా కుదుర్చుటానికి అవి చాలును. నేడు "డాక్టర్ మహాంబ్స్ టైటోనిక్సు"ను ఉపయోగించండి; నిరోగులగుదురు. మీ గ్రామమున మీకు ఆప్తులు ఎవరు అభివృద్ధి అవుతుందో చూచుకోండి. ఒక రు. 10/- తగ్గించి ప్రత్యేకంగా మంచి కెమిస్టు లందరివద్దనూ అమ్మబడును. నెం. 1.

ఏజంట్లు: అప్పా అండ్ కంపెనీ, మద్రాసు.

నగరంలో యిరువురి హత్య

నేరస్థుడు అరెస్టు చేయబడెను

మదరాసు, జూన్ 13: —

మరియప్పన్ అను పేరు గల యిద్దరు వ్యక్తులను పెరుమాళ్ అను వాడు నిన్న రాత్రి రాయపురం రాజగోపాలనాయుడు వీధిలో బరకయింటి యందు కత్తితో పొడిచి చంపెను. నేరస్థుడు వెంటనే రాయపురం పోలీసు స్టేషనులో నక్షత్రిక్షిప్త కత్తితో వెళ్లి పోలీసులకు శరణయ్యెను. పోలీసులు పెరుమాళును నిర్బంధించినారని హత్యకేసు నమోదు చేసిరి.

ఇతడు 25 రోజుల క్రిందట గుర్తుగల పెనియమ్మ అను వాడితో కొన్ని రోజులు కిందట పెళ్లి చేసుకొని కుమారునితో వివాహం జరిగెను. అనంతర 1937 సంవత్సరంలో ఆమెను వదలి దక్షిణాదిలో తన గ్రామానికి వెళ్లిపోయెను.

పెనియమ్మ బంధువులు మళ్లా ఆమెను తిరిగి సంబంధం కట్టుటకు ప్రయత్నము చేసి, పెళ్లికి వివాహ ముహూర్తం నిశ్చయించిరి. మరియప్పని అను పేరు గల యీ యిద్దరు వ్యక్తులు పెరుమాళును తిరిగి వివాహానికి అభ్యర్థించుట వల్లగా తిరిగి వివాహం నిశ్చయించారనే కోపావేశంలో పెరుమాళు ఆ యిద్దరినీ కత్తితో పొడిచి గాయపరిచెను. ఆసుపత్రికి తీసుకొనుపోకపూర్వమే వారిరువురు చనిపోయిరి. ఈ వ్యక్తులెల్లా కాళికిలోనివారు.

మదరాసు విశ్వవిద్యాలయం

మదరాసు, జూన్ 14: —

ఫలితాలు శాస్త్ర పరీక్షా ఫలితములు రేపు 15 వ తేదిని యూనివర్సిటీ భవనంలో సాయంత్రం 3 గంటలకును దినపత్రికలందును ప్రకటింపబడును.

సంపాదక లేఖ:

సూపర్వైజరు ఉద్యోగాలు అప్రెంటిస్ కోర్సు

ఆంధ్రపత్రికా సంపాదకులకు,

అయ్యా!

18-5-43 భారత్ న్యూస్ జాబ్ గెజెటులో పి. డబ్ల్యు. డి. కి 280 మంది సూపర్వైజర్లు కావలెనని, అందుకు దరఖాస్తులు కోరుకొనుచు వారు వేసుకొనవచ్చునని ప్రకటించబడింది. ఈ సందర్భంలో ఈ క్రింద తెలిపిన విషయాలు అధికారులు గమనిస్తే గాని బి. ఇ. డిగ్రీ పూర్తి చేసి ఏడాది ప్రాక్టికల్ ట్రెయినింగ్ పూర్తి చెయ్యని విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. చాలమంది విద్యార్థులు ప్రాక్టికల్ కోర్సుకు బయలుదేరి ప్రభుత్వానికి వెండి విభాగాలలో తాత్కాలికంగా సూపర్వైజర్లుగా చేరియున్నారు. అల్లాంటివాళ్లను ఉద్యోగాల్లో ఉంచే ప్రయత్నం చెయ్యకుండా పి. డబ్ల్యు. డి గ్రాత్తగా 280 సూపర్వైజరు ఉద్యోగాలకు దరఖాస్తులు పిలవటం ఏం న్యాయం?

వే ఉద్యోగాలలో చేరినవారు గ్రహణలో తెల్పినట్లు 16-6-43 తేదీ లోపున డిగ్రీ గాని డిప్లమా గాని బహుమతులేదు. 1942 జూన్‌లో పాస్ అయిన 100 మంది బి. ఇ. లు. 60 మంది సూపర్వైజర్లకు ఈ 16 వ తేదీతో 11 మాసాల ప్రాక్టికల్ కోర్సు అయినదా తుంది. పరీక్షందరూ బహుశా పాసుకాలేకపోతే తప్పక ఉద్యోగాన్నుచుని చీఫ్ ఇంజనీర్ అనుమతి నిచ్చినట్లు తెలుస్తుంది. అట్లయినచో వాళ్లు ఉద్యోగాలకు దరఖాస్తు పెట్టుకోటానికి అవకాశం ఉండదా? దేనితో ఎ. ఆర్. పి. లోనూ, యూనివర్సిటీ కోర్సులలో నూ శ్రద్ధతో చదివి చివరన్న సూపర్వైజర్లకు చాలా అన్యాయం చేసినట్లౌతుంది అందువల్ల దరఖాస్తులు పిలిచే కాలం 7-8-1943 వరకు పొడిగించటము, చాలా న్యాయంగానూ, యుక్తంగానూ ఉంటుంది. అట్టి సందర్భంలో ఇంటర్వ్యూ తేదీ కూడా ఈ ఇంజనీర్లు తమ ప్రాక్టికల్ కోర్సు పూర్తి చేసి ముగించిన తరువాత కాతారు.

"ఒక అప్రెంటిస్"

"లివరైట్స్"
పిత్తపు జబ్బులకు బేష్‌వాడి

పరిహద్దు రాష్ట్రములో ఎన్నికల సంరంభము

మంత్రికి డా॥ ఖాన్‌సాహెబు సవాలు

పెషావరు, జూన్ 12: —

ఎసెంబ్లీ జనరల్ ఎలెక్షనులో కాంగ్రెసు వారు పోటీచేయవలెనని పరిహద్దు రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించిన తరువాత, గత రాత్రి జరిగిన ప్రథమ సమావేశములో సమస్యపంచుచు కాంగ్రెసు పక్షమువారు ఎన్నికలు బహిష్కరించుట వెరవాలు, విద్యాశాఖ మంత్రి ఖాన్ సాహెబ్ రాజీనామా నిచ్చి, తిరిగి యెన్నికకు నిలువవలెనని డా॥ ఖాన్ సాహెబు గారు సవాలుచేసిరి.

పదవులు ఆత్మగౌరవముకలవారనుటచే మంత్రి ఈ సవాలు స్వీకరింపవలెననియు, ఇంకా రాలలో కాంగ్రెసుమంత్రి యొకడు రాజీనామాసవాలు నమస్కరించి రాజీనామా నిచ్చి మరల యెన్నికకు నిలిచెననియు ఖాన్ సాహెబు గారు చెప్పిరి. రాబోవు యెన్నికలలో ప్రజలందరు కాంగ్రెసుకే వోటు నివ్వవలెనని ఆయన కోరెను.

మాజీ ఆర్థికమంత్రి

మాజీ ఆర్థికశాఖామంత్రి ధంజారామ్ గాంధిగా రుపన్యసించుచు ప్రజల ప్రతినిధులుగా తాము శాసనసభలలోనికి వెళ్లియుండిరనియు, కాంగ్రెసు మంత్రివర్గములకు అనేక అవమానములు కలిగినప్పుడు తాము రాజీనామాల నిచ్చివలసినవా రైరనియు, ఇప్పుడు రాష్ట్రములో కృత్రిమముగు మెజారిటీ యేర్పరుపబడుచుండుటచే కాంగ్రెస్‌వారు తమ వైఖరిని మార్చుకొని ప్రజల శత్రువులపై సక్రమ పోరాటము ప్రారంభించు చుండిరనియు చెప్పెను. కాంగ్రెసు శాసనసభ్యులను వెరపాలలోనుంచి మెజారిటీపొందుట అక్రమమని చెప్పుచు ప్రజలు కాంగ్రెసు అభ్యర్థికి వోటు చేయవలెనని కోరెను.

బ్రాబాజ్ అబ్దుల్ రహమాన్ గారు కుట్లాడుచు రాష్ట్రములో ప్రతిష్టంభనము మధ్యప్రకారముగా నుండునట్లు మాటకే కాంగ్రెస్‌వారు పోటీచేయుచుండిరనియు, ప్రస్తుతము కాంగ్రెస్‌వారి కార్యవిధానము రెడియోయనియు చెప్పెను.

సవాలుకు మంత్రి ప్రత్యుత్తరము

డా॥ ఖాన్ సాహెబు గారి సవాలుకు ప్రత్యుత్తర మొసంగుచు వెరపాల, విద్యాశాఖమంత్రి గా॥ ఖాన్ సామాన్ జాన్ గారిట్లు చెప్పిరి:—

భారతదేశంలో యితరుల రాజకీయాకాయములు మారిపోయినవి. మహమ్మదీయులు నటచే యీ ఆశయములు వాకుగూడ పత్రిమను. నేను రాజీనామా నివ్వవలెనని డా॥ ఖాన్ సాహెబు గారు కోరిరి. కాంగ్రెసుపక్షమున ఎన్నికలబడిన డా॥ ఖాన్ సాహెబు గారు, ఇతర కాంగ్రెసువాదులు రాజీనామాలనిచ్చి మరల ఎన్నికలకు నిలుచుచో నేనుగూడా రాజీనామా నిచ్చి ఎన్నికలకు నిలువ సిద్ధముగానున్నాను. కాంగ్రెసుపార్టీ వారుకోరు డా॥ ఖాన్ సాహెబు గారు యింకను కొంటనే ప్రత్యుత్తర మొసగవలెనని కోరుచున్నారు.

నెక్యూరిటీ ఖైదీల విడుదల

బొంబాయి, జూన్ 13: —

బొంబాయి రాష్ట్రంలోని వెరపాలలలో సెక్యూరిటీ ఖైదీలుగా వుంచబడిన వారిలో 450 మందిని నిన్నా యీవారా వదిలేశారు. బొంబాయి లీగల్ అనే పేరులో యేర్పరచబడిన తాత్కాలిక మంత్రులలో సెక్యూరిటీ ఖైదీలుగా వుంచబడినవారిలో 50 మందిని వదిలేశారు.

భోపట్కరుగారి అరెస్టు

కరాచీ, జూన్ 13: —

సింధు అసెంబ్లీ సభ్యుడు డాక్టరు హోతచందు భోపట్కరు గారిని యీ నెల 7వ తేదీని వదిలేశారు. భోపట్కరుగారు 11 వ తేదీలోగా కరాచీ నగరమును వదలి పోవాలని అనాడే ఆజ్ఞాపించారు. కాని భోపట్కరుగారు 11 వ తేదీలోగా కరాచీలోనుండి వెళ్లిపోనందువ యీవారోజు మధ్యాహ్నం వారిని మళ్లీ అరెస్టుచేశారు.

ఇండియాకు ఫిలిప్సు ప్రయాణం

ఇంకా యేమీ నిర్ధారణలేదు

బాంగుటకి, జూన్ 12: —

ఇండియాలో రూజువెల్టు అధ్యక్షుని స్వంత ప్రతినిధిగా నుండిన ఫిలిప్సుగారి భవిష్యత్ కార్యక్రమంగూర్చి నిర్ధారణగా ఏమీ తెలియుదని వారి కుటుంబీకు డొకడు మాకు రాయిటరుకు చెప్పెను. ఫిలిప్సుగారు మాసాహ్యసిట్సులో వారి గృహమున ప్రస్తుతం విశ్రాంతి పొందుచున్నారు. వారు సిమ్లాలో నున్నట్లు ఒక అధికారి చెప్పెను గనుక వారు మళ్లీ ఇండియాకు వెళ్లి బదులు యిచ్చుటకి వచ్చుకే రాలేదు. ఫిలిప్సుగారు తుట్టగుడకు ఇండియాకు వెళ్లారనియే యెంచబడుచున్నది. కాని వారి భవిష్యత్ కార్యక్రమం గూర్చి యేదైనా పునరాలోచన జరుగవలసియుంటే అపుడు తుదినిర్ణయం వారి సెలవుకాలం పూర్తి అయ్యేవరకు వాయిదా వేయబడదు.

అలవన్సులు - రైల్వేపనివారి ఫెడరేషనులో చర్చ

బొంబాయి, జూన్ 13: —

నేడు అ. భా. రైల్వేపనివారి ఫెడరేషను ప్రత్యేకసమావేశము ఇన్నదాసు మెహతాగారి అధ్యక్షతను సమావేశమై రైల్వేపనివారి అలవెన్సుల విషయమై చర్చించిరి. ఖర్చులు పెరుగుటవల్ల రైల్వేపనివారికి కలిగిన యిబ్బందులను తొలగించుటకు రైల్వేఅధికారులు చర్యలు గైకొనినను ఈ చర్యలు తగినంతగా లేవని సభవారు అభిప్రాయపడిరి. సభవారు లేవనూడ చర్చలు జరిపి, ఈచర్చలలో తేలు సారాంశముల ననుసరించి రైల్వే బోర్డువారికి విజ్ఞాపనము పంపెదరు.

గుంటూరుకు "స్టాండర్డు" గుడ్డ సప్లయి

గుంటూరు, జూన్ 12: —

గుంటూరుకు జూలైనెలలో స్టాండర్డుగుడ్డ సప్లయి వచ్చునని తెలియుచున్నది. ఈ బట్టను విక్రయించుటకు మర్చంటు వర్తకులను గుంటూరులో ప్రభుత్వమువా రేర్పాటుచేసినట్లు తెలియుచున్నది.

బియ్యం డిపోలు

గుంటూరులో "వార్త" బియ్యపు డిపోలలో బియ్యము కొనుటకై, వీధులకు ఆయా వార్డులలోనున్న పురపాలకసంఘ సభ్యులు రేషనింగు కార్డులు యిచ్చుచున్నారు. 16వ తేదీలోగా అందరికి అందచేయుదురని తెలియుచున్నది. (స్వ. వి.)

చిత్తూరునుంచి చింతపండు ఎగుమతి నిషేధము

చిత్తూరు, జూన్ 13: —

చింతపండు కుత్పత్తిస్థానమగు చిత్తూరు జిల్లాలో నీపంచవత్సరము ఇతర జిల్లాలకు ఎగుమతి చేయబడుచుండినందున చింతపండు ధరలు చాల పెరిగినవి. అందుచేత జిల్లావాసులకు పండు దొరకుట దుర్లభమైనది.

అట్టి ఎగుమతిని జిల్లా కలెక్టరు జనాబ్, హోసళ్లగారు నిషేధించిన ట్లుత్తరువు చేసియున్నారు. (స్వ. వి.)

కృష్ణాజిల్లా జర్నలిస్టుల సంఘస్థాపన

బందరు, జూన్ 12: —

కృష్ణాజిల్లా జర్నలిస్టుల సంఘస్థాపన ఈ మాసము మూడవవారములో బందరులో జరుగును. ఈసంఘ ప్రారంభోత్సవము, సేమినార్ హాలు పత్రికాసంపాదకులు శ్రీయుత కోటంరాజు రామారావుపంతులుగారి అధ్యక్షతను జరుగును. ప్రారంభోత్సవము జరుగునేదీ నిర్ణయింపబడి పత్రికద్వారా తెలుపబడును.

బళ్లారిజిల్లా విడుదలయైన ఖైదీల సహాయసంఘము

బళ్లారి, జూన్ 12: —

బళ్లారిజిల్లా విడుదలైన ఖైదీల సహాయ సంఘమును ఒకసంవత్సరమువరకూ రద్దు చేయుచూ ప్రస్తుతమున్న సంఘమునకు బదులుగా ఒక విన్న సంఘమును జిల్లాకలెక్టరు గారి నియమించవలెనని, మదరాసు కేంద్ర సంఘమువారు తీర్మానము కావించిరి. ఎన్నికల జరుపుటకు సమావేశము కావింపనందున యీచర్య గైకొనబడినదని తెలియుచున్నది. (స్వ. వి.)

చీరాల కాంగ్రెసువాదులకు జామీను

ఒంగోలు, జూన్ 10: —

నిన్నటిదినము జాయింటు మేజస్ట్రేటు గారు చీరాల కాంగ్రెసువాదులు (1) తుంగ శాపూరపు దక్షిణామూర్తి, (2) పెండెం క్రిష్ణారావుగార్లకు జామీను యిస్తూ, వీరు ఒంగోలు విడిచివెళ్లరాదని ఉత్తరవొసగిరి.

వీరిద్దరిని, మేనెల 22 వ తేది గుంటూరులో పోలీసువారు అరెస్టు చేశారు. వీరి నిర్బంధమునకు ముందురోజు, వీరి యిండ్లు చీరాలలో సోదా చేయబడెను. (స్వ. వి.)

సింహళానికి వస్త్రాల ఎగుమతి

కోటావద్ధతిని చేసేత వస్త్రాల నంపబడుచున్నవి

మదరాసు, జూన్ 14: —

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

బర్మా, మలయా మార్కెటులు పోయినందువ యీ ప్రభుత్వంవారి విన్నపంపై సింహళానికి చేసేతవస్త్రాలు ఎగుమతి చేయుటకు 1942 అక్టోబరుమాసంలో ఇండియా ప్రభుత్వంవారు అంగీకరించిరి. పరకు సిద్ధంగా వున్న ప్రదేశాలవారు రాష్ట్రంనుండి ఎగుమతి చేయుటకు లైసెన్సు ఒసంగబడుచుండెను. పరకు చాల ఎక్కువయినచో ఎగుమతి నియమాలనూర్చి పునర్విచారణ జరుగునపుడు ఇండియా ప్రభుత్వంవారు చెప్పియుండిరి. సింహళం గుమతులు అపరిమితంగా పెరిగినవి. ఈ దేశంలో నూలువస్త్రాల సప్లయికూడ తగ్గిపోవుచుండెను. అందుచే మూడు నెలలకు గాంతపరకే ఎగుమతి చేయాలని కోటా నిర్ణయించియుండిరి. 1943 జూనుతో అంతమయ్యే మూడు నెలలకు కోటా 40 లక్షల గజాలు. అది మే మధ్యలోనే ఎగుమతి చేయబడింది. ఇంకో పది లక్షల గజాల ఎగుమతి ప్రత్యేకంగా అనుమతించబడెను. వచ్చే మూడు నెలలకు కోటా 40 లక్షల గజాలు మాత్రమే యుండును. మూడు నెలలకోటా పుమించిపోకుండా పరకు ఎగుమతి చేసేమాటుంచే నాకలద్ధంగా నుండగనే ఎగుమతి లైసెన్సు ఎగుమతి చేయుడు కమిషనరుగారు యివ్వగలరు.

సింహళమునకు ఎగుమతిచేయువారు, ఎగుమతికి చేసేతవస్త్రాలు...తయారు చేయువారును అమితంగా తయారుచేయువారని హెచ్చరింపబడుచున్నారు.

సింహళానికి పనికివచ్చు వస్త్రాలను మాత్రమే తయారుచేయక, ఇండియాలో చెలామణి యగు రకాలను తయారుచేసుకోడం మేలు.

అకస్మికవ్రణవాదం

మదరాసు, జూన్ 14: —

ఒక మిలిటరీలారీ తగిలినందున కలిగిన గాయాల చికిత్సకుగాను నుడువాంచేరి నివాసి కబాలినాయుకుడు (80) అను వాడు నిన్న రాత్రి జనరలు ఆసుపత్రిలో చేర్చబడెను.

కాకినాడ మ్యునిసిపలు ఉప-ఎన్నిక

కాకినాడ, జూన్ 11: —

కాకినాడ పురపాలకసంఘ ఉపఎన్నిక 16 వ వార్డులో జరుగనున్నది. దానికి కాంగ్రెసు అభ్యర్థి డాక్టరు పూసర్ల సూర్యనారాయణగారు నిన్నటిరోజున నామినేషను కాగితములు దాఖలుచేసిరి. (స్వ. వి.)

అనంతపురం

జూన్ 13: — ఉరవకొండలో బుక్కెట్టి భర్యయ్యశెట్టిగారి కొమార్తె వివాహసందర్భమున నిన్నటిదినం సుమారు వాలు గైదువేల మంది వీధులకు అన్నదానం గావింపబడెను. (స్వ. వి.)

చిత్తూరు శివాలయమున కుంభాభిషేక మహోత్సవము

చిత్తూరు, జూన్ 10: —

చిత్తూరు నీవా నదీతీరమం దశేషమందల స్వంతస్వరములనుంచి వేంచేసియుండు శ్రీ అగస్త్యేశ్వరస్వాములవారికిని, కొన్నిసేలల క్రిందట నశారణముగా శిథిలమైయుండి పరాశక్తి శ్రీ కామాక్షీయమ్మగారి శిలా విగ్రహమును పునరుద్ధరణగావించి, నూతన ప్రతిష్ఠగావింపబడి నందున శ్రీ అమ్మగారికిని, ఆలయమున ప్రతిష్ఠింపబడియుండి తరతరాలనమూలనున్న కుంభాభిషేక మహోత్సవము నాలుగురోజులనుంచి యథావిధిగా జరుపబడినది.

ఆలయ ధర్మకర్త శ్రీ అప్పారావుగారు ఉత్సవమును వైభవముగ జరిపిరి. ఈయుత్సవమునకు పెక్కండ్రు వర్తకప్రముఖులు విరాళములు నిచ్చియున్నారు. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
(తృతీయ ముద్రణము)
కద్దరుబైండు వెల రూ. 2-0-0.
ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన కాపీని అన్ రిజిష్టర్డు ద్వారా పంపబడును.
వి. పి. ద్వారా పంపబడవు.
వలయువారు:
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

జ్యోతిషాచార్య
ప్రొఫెసర్, యం. వి. మూర్తిరాజు
బి. యస్. సి. (లండన్) గారు
రాయలసీమలో పర్యటనము జేయుటకు దయతో అంగీకరించివారు. రాయలసీమయందు ముఖ్యపట్టణముల నన్నింటిని దర్శించెదరు. ప్రోగ్రాము మరుమ ప్రకటింపబడును.

సంతానము తప్పక కలుగును
మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "వ్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "వ్రెగ్‌నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

అవి జపానువారికి సహాయము చేయుటపాటిది

రాగితమును (వర్ధిమ) చేయుట—ఒక విధమున శత్రువులకు సహాయము చేయుటవంటిది. కాని ఒక భేదముగలదు. పంచమాంగదళమువారి చర్యలను ప్రభుత్వమువారి పిట్టగలదుకాని, మనము రాగితమును (వర్ధిమ) చేయుటను మాత్రము వారింపలేదు. కాగితము రెండు ప్రక్కలను వాడుట, ఒకసారి ఉపయోగించిన కవరులను ఎకానమిస్టిప్పు అంటించి మరల ఉపయోగించుట, ఉత్తరములకాగితములు బిల్లులు మున్నగు వాటి ప్రమాణమును తగ్గించుట,—లోనగు ఆచరణలను ప్రభుత్వము నిర్బంధించి మనచే చేయించలేదు. అభినందన పత్రములు, స్వాగత పత్రములు మొదలైన వాటికి అనవసరముగ వ్యర్థాయగుచున్న కాగితపు దుర్వ్యయమును తగ్గింప జేయలేదు.

మనము యదార్థస్థితిని విమర్శింతము. ఇండియాకు 60,000ల టన్నులదుకు కాగితము కొఱవడియున్నది. మొట్టమొదట రక్షణ కావలసిన రాగితము అత్యవసరము. భవన పరిపాలనా వ్యవహారములకు రాగితము ఉపయోగింపబడుచున్నది. అట్టి నిమ్మట ప్రజల ఆవశ్యకములు పరిగణింపవలసియున్నది. ప్రస్తుతము నిల్వయున్న రాగితమును మనము యేవిధముగా వాడెదము,—యిక ముందురాగల కాగితమును యేరీతిగా పరిపరచెదము—యీ యంశముల మీదనే భవిష్యత్తులోని కాగితపు నర్దుబాటు అంతయు ఆధారపడియుండును. యుద్ధములోని యితరాంశములకు పలె, వ్యక్తిగతమగు ప్రయత్నమే సమూహశక్తియొక్క బలము. అందువలన మన మందరమును మన నిత్య జీవితములలో కాగితములను పొదుపుగా వాడుటయే—ప్రధానాంశముగా భావింతము.

ఇంతవఱకు ప్రభుత్వమువారు నిర్వర్తించినది ఏమనగా

1. గతవర్ష ఆఖరునాటికంటే ప్రభుత్వము సరిగ్గ పదిమాసములు అవకాశమునకు 5,000ల టన్నులు అదనపుగా కాగితమునుతయారుచేసినది.
2. అంతేకాకుండా ప్రైవేటుగా నుండు 1943 సంవత్సరము. ఆప్రకారంగనుండు మరి దా 1944 కొరకుంటుతయారు తయారైనది.
3. పత్రికలకు కాగితమును ఉత్పత్తి చేయుటకు అవకాశము కల్పించుటగా. పిలిచిన కాగితములలోని కరములను కాలకు తగ్గించివేసి.

మనము విధిగా చేయవలసినది ఏమనగా...

1. ఉత్తరములు తప్పనిసరి మైనవైనను పరిమితమైన కాగితపు దుర్వ్యయం అంటింపవలెను.
2. అంగళ్లలో సరుకు కొన్నప్పుడు, కాగితములో వాడినట్టి బిల్లులను ఆ వస్తువులను పట్టిగిపోవలెను.
3. వ్యాపారములో పనిచేసు వారెవరు గిల్లులు, పొరలు మొదలగు కాగితములు సరిగా మనము తగ్గించవలెను. ఈ కాగితములు రెండు వైపుల వ్రాయబడెను.
4. కార్డు పోస్టులు చేయవలసియుండినచో ఒక మామూలు పోస్టుకార్డు ఉత్తరమంగు తయారు చేయవలెను. ఆ మాదిరి రాయమని చేయవలెను. దీని వలన ఉత్తరము వ్రాసేటప్పుడు అడ్డుపడు చిక్కులను అధిగమించగలము.

C. P. U. 199 TG.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
213, ఎస్‌ప్లనేడ్, - - మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras